మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక

Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY
AP State General Secretary
MALAMAHANADU
AP State Joint Secretary
National Consumer Right Commission
Founder & Chairman
Swarna Sagaram Foundation
9440352036
9666038944
vkdvijay09@gmail.com



మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 43 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | బుధవారం 12 ఫిబ్రవరి 2025 | వెల : 2-00


## తెలంగాణతో పోలిస్తే జీఎస్‌డీపీలో
## ఏపీ రూ. 87,000 కోట్ల లోటు



- 28వ తేదీలోగా అన్ని శాఖలు ఈ-ఆఫీసుకు అనుసంధానం
- రాష్ట్ర అభివృద్ధికి దిక్సూచీగా మంత్రులు, కార్యదర్శుల సమావేశం
- వాట్సాప్ గవర్నెన్స్‌లో 158 సేవలు
- సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి

స్వర్ణసాగరం అమరావతి

రాష్ట్ర అభివృద్ధిలో అన్ని శాఖల అధికారులను బాగస్వామ్యం చేస్తూ వారికి దశ దిశ నిర్ధేశించే విధంగా మరియు రాష్ట్రాభివృద్ధికి ఒక దిక్సూచీగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అద్యక్షతన రాష్ట్ర మంత్రులు, కార్యదర్శుల సమావేశం జరిగిందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖమాత్యులు కొలుసు పార్థసారధి పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రజల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర మంత్రులను, కార్యదర్శులను కార్యోన్ముఖులుగా చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన ఆదేశాలను ఈ సమావేశంలో జారీ చేయడం జరిగిందన్నారు. ఫైళ్ల క్లియరెన్సును వేగవంతం చేయాలని, ఫైనాన్స్ కు సంబంధించినవి మినహా మరే ఇతర ఫైళ్లు పెండింగ్‌లో ఉండకూడదని స్పష్టం చేశారన్నారు. విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన ఫైనాన్సుకు సంబందించిన ఫైళ్లను సి.ఎస్.తో చర్చించి - మిగతా3లో

# స్పీడ్ పెంచేద్దాం!

- 8 నెలల కృషితో మంచి ఫలితాలు: ముఖ్యమంత్రి
- కీలక సమయంలో అలసత్వం కుదరదు..
- అధికారులు కొత్తగా ఆలోచించాలి
- జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో
- ఉత్తమ విధానాలను పరిశీలించండి
- దబ్బులేవని ఆలోచనలను ఆపొద్దు
- 2026 జూన్ నాటికి 5 లక్షల ఇళ్లు
- ఏప్రిల్ 1 నుంచి కొత్త పాస్ పుస్తకాలు
- మార్చిలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్
- అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు
- సూటిగా సాగిన 'కార్యదర్శుల సదస్సు'




స్వర్ణసాగరం అమరావతి

"ఇప్పుడిప్పుడే పాలన గాడిన పడుతోంది. కీలకమైన ఈ సమయంలో నిర్లిప్తత, అలసత్వం కుదరదు. వేగం పెంచాల్సిందే" అని అన్ని శాఖల కార్యదర్శులు, ఆపైస్థాయి అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎలాంటి రాగద్వేషాలకు తావులేకుండా రాష్ట్ర ప్రజలకు ఆమోదయోగమైన పరిపాలన అందించాలన్నారు. ఆయన మంగళవారం సచివాలయంలో కార్యదర్శులు, మంత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇప్పటిదాకా కలెక్టర్ల సదస్సు మాత్రమే ఉదయం నుంచి సాయంత్రం దాకా, ఆ మరుసటి రోజూ నిర్వహించిన సందర్భాలున్నాయి. తొలిసారిగా కార్యదర్శులతో ఉదయం నుంచి రాత్రిదాకా దాదాపు 10 గంటలపాటు సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. అదీ మూసపద్ధతిలో కాకుండా... సూటిగా, స్పష్టంగా దిశా నిర్దేశం చేశారు. జాతీయ, అంతరాజతీయ స్థాయిలో విజయవంతమైన విధానాలు, ప్రజోపయోగ పథకాలపై అధ్యయనం చేయాలని... వాటిలో రాష్ట్రంలోని పరిస్థితులు, అవసరాలకు అనుగుణంగా - మిగతా3లో

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే..
# కేసు నమోదు



- మద్యం ధరల పెంపుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- తాము మద్యం పాలసీపై పారదర్శకంగా ముందుకు వెళ్తున్నాం
- గత ప్రభుత్వంలో ధరలు పెంచడానికి అనేక రకాల మద్యాన్ని తీసుకువచ్చారు.
- గతంలో పనికి మాలిన చెత్త మద్యాన్ని విక్రయించారు
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

స్వర్ణసాగరం అమరావతి

మద్యం ధరల పెంపుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. 2019 నుంచి 2024 వరకు.. ఈ మధ్య కాలంలో మద్యం విషయంలో వైఎస్ జగన్ ఏమీ చేశాడో అందరు చూశారని ఆయన గుర్తు చేశారు. తాము మద్యం పాలసీపై పారదర్శకంగా ముందుకు వెళ్తున్నామన్నారు. మంగళవారం అమరావతిలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ధరలు పెంచడానికి అనేక రకాల మద్యాన్ని తీసుకు వచ్చారని చెప్పారు. గతంలో పనికి మాలిన చెత్త మద్యాన్ని విక్రయించారని ఆయన విమర్శించారు. తాము మాత్రం రిటైలర్ మార్జిన్ 15 శాతం ఉండాలని భావించామన్నారు. తాము ప్రతి బాటిల్‌పై రూ. 10 మాత్రమే పెంచామన్నారు. గత మద్యం అక్రమాలపై విచారణ జరుగుతోందని.. అవన్నీ బయటికి వస్తాయని భయపడుతున్నారని చెప్పారు. ఇక కల్లు గీత కులాలకు 10 శాతం మద్యం షాపులు కేటాయించామని వివరించారు. బీసీలకు అన్యాయం చేస్తున్నారని.. - మిగతా3లో



## పక్షపాతం లేని ఏఐని అభివృద్ధి చేద్దాం

- మానవాళికి దిశానిర్దేశం చేసేందుకు ఏఐ అవసరం
- లక్షలాది జీవితాలను మార్చేది ఏఐ
- ఫ్రాన్స్ ఏఐ సమ్మిట్‌లో ప్రధాని మోదీ..
- "మానవజాతి దిశను నిర్దేశించే ఏఐ యుగం ప్రారంభంలో మనం ఉన్నాం
- భారతదేశం తన వైవిధ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తనదైన భాషా ప్రధాన ఏఐ నమూనాను సృష్టిస్తోంది
- కంప్యూటింగ్ వనరులను సమీకరించడానికి ఇండియాకు ఒక ప్రత్యేకమైన ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్య నమూనా ఉంది

## గ్రామ స్వరాజ్య స్థాపనకు
# చర్యలెన్నో తీసుకున్నాం

- పార్టీ సీనియర్ నేతలతో వైఎస్ జగన్ సమావేశం
- మన హయాంలో గ్రామ స్వరాజ్య స్థాపనకు అనేక చర్యలు తీసుకున్నాం
- స్థానిక సంస్థల బలోపేతానికి ఎంతో కృషి చేశాం
- ఆర్థికంగా వాటిని ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపట్టాం
- స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ అండగా ఉంటుంది



స్వర్ణసాగరం గుంటూరు

స్థానిక ప్రజాప్రతినిధులకు వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ పంచాయితీరాజ్ విభాగం డైరీ 2025ని ఆయన ఆవిష్కరించారు. మన హయాంలో గ్రామ స్వరాజ్య స్థాపనకు అనేక చర్యలు తీసుకున్నాం. స్థానిక సంస్థల బలోపేతానికి ఎంతో కృషి చేశాం. ఆర్థికంగా వాటిని ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపట్టాం. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు వైఎస్సార్‌సీపీ - మిగతా3లో

# ఈవీఎంల్లో డేటాను డిలీట్ చేయవద్దు

- ఈవీఎంల్లో నిక్షిప్తమైన డేటాపై అనుమానాలు వ్యక్తం చేస్తూ పిటిషన్
- డేటా డిలీట్ చేసే ప్రక్రియనుబ చేపట్టవద్దని ఎన్నికల కమిషన్‌కు ఆదేశం
- ఎన్నికల పూర్తయిన తర్వాత ఈవీఎంలకు సంబంధించి ఎలాంటి నిర్దిత ప్రమాణాలు పాటిస్తున్నారో చెప్పాలని ఈసీకి స్పష్టం
- వివిధమైన డేటాను ఈవీఎంల నుంచి తొలగించవద్దు
- అదే సమయంలో ఏ తరహా డేటాను అందులో రీలోడ్ చేయవద్దు'



# ఏపీ లిక్కర్ స్కాం 20 వేల కోట్లు..

- టీడీపీ ఎంపీ సంచలన వ్యాఖ్యలు..
- స్టీల్ ప్లాంట్ అంశంపై ఏనాడు వైసీపీ నేతలు మాట్లాడలేదు
- 7 నెలల్లో రాష్ట్రానికి ఎన్నో నిధులు తీసుకొచ్చాం
- వైసీపీ నేతలు కేసులు నుంచి తప్పించుకోవడం కోసం ఇవన్నీ మాట్లాడుతున్నారు



# పక్షపాతం లేని ఏఐని అభివృద్ధి చేద్దాం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతం ఫ్రాన్స్ పర్యటనలో ఉన్నారు. ఇవాళ పారిస్‌లో జరుగుతున్న ఏఐ శిఖరాగ్ర సమావేశంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుల్ మెక్రాన్‌లో కలిసి ప్రధాని మోదీ అధ్యక్షత వహించిన ఆయన..ఈ సమావేశంలో పలు విషయాల గురించి ప్రసంగించారు. మానవుల దైనందిన జీవితాల్లో కృత్రిమ మేధస్సు ఎలా కీలక పాత్ర పోషిస్తుందనే దాని గురించి విస్తృతంగా చర్చించారు. ఏఐ ప్రయోజనాలను అందరితో పంచుకోవాలని చెబుతూనే.. కృత్రిమ మేధస్సు పక్షపాతం చూపించే గురించి కూడా హెచ్చరించారు.

**ఏఐ యుగం ప్రారంభంలో ఉన్నాం: మోదీ**

పారిస్‌లో జరిగిన ఏఐ యాక్షన్ సమ్మిట్‌లో ప్రధాని మోదీ మాట్లాడుతూ, "మానవజాతి దిశను నిర్దేశించే ఏఐ యుగం ప్రారంభంలో మనం ఉన్నాం" అని అన్నారు. భారతదేశం తన వైవిధ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తనదైన భాషా ప్రధాన ఏఐ నమూనాను సృష్టిస్తోందని ఈ సందర్భంగా వెల్లడించారు. కంప్యూటింగ్ వనరులను సమీకరించడానికి ఇండియాకు ఒక ప్రత్యేకమైన ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్య నమూనా ఉందని..



దీనిని స్టార్టప్‌లు, పరిశోధకులకు సరసమైన ధరకు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. భవిష్యత్తులో ఏఐ టెక్నాలజీ రూపకల్పనలోని అనుభవాలను, నైపుణ్యాలకు భారతదేశం ఇతర దేశాలతో పంచుకోవడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

**పక్షపాతం లేని ఏఐని అభివృద్ధి చేద్దాం: మోదీ**

"మనమంతా మన వనరులను, ప్రతిభను ఒకచోట చేర్చుకోవాలని ప్రధాని మోదీ ఏఐ సమ్మిట్‌లో వెల్లడించారు. నమ్మకమైన, పారదర్శకతను పెంపొందించే ఓపెన్ సోర్స్ వ్యవస్థలను అభివృద్ధి చేయాలని.. పక్షపాతం లేని నాణ్యమైన డేటాసెట్‌ల ను అభివృద్ధి చేసి ప్రపంచానికి ప్రయోజనం చేకూర్చాలని అన్నారు. ఏఐ అనేది ప్రజలే కేంద్రీకృతంగా పని చేసేలా ఉం డాలి. సైబర్ భద్రత, తప్పుడు సమాచారం, నకిలీలకు సంబం ధించిన ఆందోళనలను మనమే పరిష్కరించాలి" అని తెలిపారు.

**లక్షలాది జీవితాలను మార్చేది ఏఐ: మోదీ**

ప్రధానమంత్రి మోదీ ఏఐ లక్షలాది మంది జీవితాలను మార్చడానికి ఎలా సహాయపడుతుందో ఏఐ శిఖరాగ్ర సదస్సులో వివరంగా చెప్పారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం ఇలా మరిన్ని రంగాలకు కృత్రిమ మేధ విస్తరణ చేయవచ్చని ఆయన అన్నారు. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సులభంగా, వేగంగా చేరుకునే ప్రపంచాన్ని సృష్టించడంలో కూడా ఏఐ తప్పక సహాయపడుతుందని ఉద్ఘాటించారు.

## రేపటి నుంచి మహా కుంభమేళాలో..
## ఈ సమయాల్లో నో వెహికల్ జోన్ రూల్.. రూట్ మ్యాప్ విడుదల

మహా కుంభమేళాలో రేపు (ఫిబ్రవరి 12) మాఘ పూర్ణిమ రాజస్నానం. ఈ సందర్భంగా బుధవారం అమృత స్నానం చేయాలని భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. కొన్ని రోజుల ముందు నుంచే ప్రయాగ్‌రాజ్ చుట్టు పట్ల రెండు రోజుల ముందు నుంచే దాదాపు 300 కి.మీ. మేర వాహనాలు నిలిచిపోయాయి. వేలాది మంది భక్తులు దాదాపు 30 గంటలుగా ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకున్నారు. మౌని అమావాస్య సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనను దృష్టిలో ఉంచుకుని మహా కుంభమేళాలో జనసమూహ నియంత్రణకు నో వెహికల్ జోన్ రూల్ తీసుకొచ్చింది యూపీ ప్రభుత్వం. ఏయే సమయాల్లో ఈ నిబంధన జాతర జరిగే ప్రాంతంలో వర్తిస్తుందో రూట్ మ్యాప్ విడుదల చేసింది.



**ప్రయాగ్‌రాజ్‌లో భారీ ట్రాఫిక్ జామ్**


రేపు (ఫిబ్రవరి 12) మాఘ పూర్ణిమ అమృత స్నానం కోసం కావున మహాకుంభమేళాకు వచ్చే భక్తుల రద్దీ విపరీతంగా పెరిగిపోయింది. ప్రయాగ్‌రాజ్ చుట్టుపట్ల 300 కి.మీ మేర వాహనాల నిలిచిపోవడమే ఇందుకు సాక్ష్యం. జాతర జరిగే ప్రాంతంలో భక్తులు నిమిషాల్లో నడవగలిగే దూరాన్ని చేరుకునేందుకు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి. మౌని అమావాస్య నాడు జరిగినట్లుగా తొక్కిసలాట ఏర్పడకుండా భక్తుల రద్దీ నియంత్రణకు ఈ సారి ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది యూపీ ప్రభుత్వం. నో వెహికల్ జోన్ రూల్ సహా వీవీఐపీ పాసులను రద్దు చేస్తూ నిబంధనలు తీసుకొచ్చింది.

**ఈ సమయాల్లో నో పార్కింగ్ రూల్.. వీవీఐపీ పాసులు రద్దు..**

జనవరి 13న ప్రారంభమైన మహా కుంభమేళాను ఇప్పటి వరకూ 40 కోట్లకు మందికి పైగా భక్తులు సందర్శించారు. ఫిబ్రవరి 26 కుంభమేళాలో ఆఖరిరోజు. రేపటి నుంచి నియమిత ప్రదేశాల్లో మాత్రమే పార్కింగ్ అందుబాటులో ఉంటుంది. మహా కుంభమేళాకు 11 జిల్లాల నుంచి వచ్చే వాహనాల కోసం రూట్ ప్లాన్ విడుదల చేసింది ప్రభుత్వం. 36 పార్కింగ్ స్థలాలలో మాత్రమే వాహనాలను పార్క్ చేయగలరు. సోమవారం రాత్రి 8 గంటల నుంచే మహాకుంభమేళా ప్రాంతంలో పరిపాలనా/వైద్య వాహనాలు మినహా అన్ని రకాల వాహనాలను నిషేధించారు. ఫిబ్రవరి 13 గురువారం ఉదయం 8 గంటల వరకు ఈ నిబంధన అమలవుతుంది. భక్తులు సజావుగా స్నానం చేయడానికి వీలుగా ఫిబ్రవరి 11 ఉదయం 4 గంటల నుంచే మొత్తం మేళా ప్రాంతాన్ని 'నో వెహికల్ జోన్'గా ప్రకటించారు. అత్యవసర సేవలకే అనుమతి ఉంటుంది. అయితే, ఫిబ్రవరి 11న సాయంత్రం 5 గంటల తర్వాత ప్రయాగ్‌రాజ్‌లో 'నో వెహికల్ జోన్' అమలు చేయరు. మహా కుంభ స్నానానికి బయటి నుంచి వచ్చే భక్తులు వాహనాలను ఫిబ్రవరి 11న ఉదయం 4 గంటల తర్వాత సంబంధిత పార్కింగ్ స్థలాల్లోనే పార్క్ చేయాలి. అవసరమైన, అత్యవసర సేవల వాహనాలకు మినహాయింపు ఉంటుంది. ఫిబ్రవరి 12న మేళా ప్రాంతం నుంచి భక్తులను సజావుగా తరలించే వరకూ అడ్వైజరీలో పేర్కొన్న ట్రాఫిక్ రూల్స్ అమల్లో ఉంటాయి. ప్రయాగ్‌రాజ్, మేళా ప్రాంతంలో వాహనాల ప్రవేశం, నిష్క్రమణపై ఉన్న ఈ ఆంక్షలు 'కల్పవాసి' వాహనాలకు కూడా వర్తిస్తాయి.

## జేఈఈ మెయిన్ తొలి సెషన్ ఫలితాలు విడుదల..
# 14 మంది విద్యార్థులకు 100 పర్సంటేజ్

**ఢిల్లీ :** ఐఐటీ, జేఈఈ లాంటి కఠినతరమైన పరీక్షల్లో విద్యార్థులు సరికొత్త రికార్డ్‌లు సృష్టించారు. కొద్ది సేపటి క్రితం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన జేఈఈ మెయిన్ 2025 సెషన్ వన్ ఫలితాల్లో దేశ వ్యాప్తంగా 14 మంది విద్యార్థులు 100 పర్సంటేజ్ సాధించారు. వారిలో ఐదుగురు రాజస్థాన్ విద్యార్థులు కాగా తెలుగు రాష్ట్రాల విద్యార్థులు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి చెందిన సాయి మనోఘ్న గుత్తికొండ విద్యార్థిని 100శాతం ఉత్తీర్ణతతో టాపర్‌గా నిలిచారు. ప్రతిష్టాత్మక ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఇతర టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్లలో బీటెక్ చేసేందుకు, అదే విధంగా ఐఐటీల్లో బీటెక్‌లో ప్రవేశానికి నిర్వహించే జేఈఈ-అడ్వాన్స్‌డ్‌కు అర్హత పరీక్షగా ఎన్‌టీఏ ఏటా రెండుసార్లు జేఈఈ-మెయిన్ పరీక్షలు నిర్వహిస్తోంది. మొదటి దఫా పరీక్షకు జాతీయ స్థాయిలో 13.8 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా వీరిలో దాదాపు 2 లక్షల మంది తెలుగు రాష్ట్రాల విద్యార్థులు ఉంటారని అంచనా.



**300 మార్కులకు పరీక్ష**

మూడు సబ్జెక్ట్‌లలో 300 మార్కులకు పరీక్ష నిర్వహించారు. మ్యాథమెటిక్స్ నుంచి 25, ఫిజిక్స్ నుంచి 25, కెమిస్ట్రీ నుంచి 25 ప్రశ్నలు చొప్పున మొత్తం 75 ప్రశ్నలతో ఒక్కో ప్రశ్నకు 4 మార్కుల చొప్పున పరీక్ష నిర్వహించారు. కాగా ప్రశ్నల క్లిష్టత స్థాయి ఓ మోస్తరుగా ఉందని, ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాలు, గత ప్రశ్న పత్రాలు సాధన చేసిన వారికి కొంత మేలు కలిగించేదిగా ఉందని సబ్జెక్ట్ నిపుణులు చెబుతున్నారు. రెండు సెషన్లలోనూ మ్యాథమెటిక్స్ విభాగం ఓ మోస్తరు క్లిష్టతతో ఉన్నప్పటికీ.. ప్రశ్నలు సుదీర్ఘంగా ఉండడంతో కొందరు విద్యార్థులకు జవాబులిచ్చేందుకు సమయం సరిపోలేదు. ఫిజిక్స్ విభాగం ప్రశ్నలు సులభంగా, కెమిస్ట్రీలో కొన్ని సులభంగా, కొన్ని ఓ మోస్తరు క్లిష్టతతో ఉన్నాయి. ఫిజిక్స్, కెమిస్ట్రీలలో 50 శాతం ప్రశ్నలు చాలా సులభంగా ఉండడం విద్యార్థులకు ఉపశమనం కలిగించింది. ఈ రెండు విభాగాల ప్రశ్నలకు అభ్యర్థులు 45 నిమిషాల చొప్పున సమయంలో జవాబులు ఇవ్వగలిగారు. అయితే మిగతా గంటన్నర సమయంలో మ్యాథమెటిక్స్‌లో 15 నుంచి 20 ప్రశ్నలకు మాత్రమే సమాధానం ఇవ్వగలిగినట్లు పలువురు విద్యార్థులు తెలిపారు. ప్రశ్నలు చాలా సుదీర్ఘంగా ఉండడమే ఇందుకు కారణంగా సబ్జెక్ట్ నిపుణులు చెబుతున్నారు.

ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాల నుంచే కెమిస్ట్రీ ప్రశ్నలు.

తొలిరోజు రెండు సెషన్లలోనూ ప్రశ్నలు జేఈఈ%-%మెయిన్ గత ప్రశ్నపత్రాల నుంచే ఎక్కువగా అడిగారు. ముఖ్యంగా 2021, 2022 ప్రశ్నలకు సరిపోలే విధంగా చాలా ప్రశ్నలు ఉన్నట్లు నిపుణులు తెలిపారు. ఇక కెమిస్ట్రీలో అధిక శాతం ప్రశ్నలు ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాల నుంచే.. డైరెక్ట్ కొశ్చన్స్‌గా అడగడంతో ప్రాక్టీస్ చేసిన వారికి ఎక్కువ మార్కులు వచ్చే అవకాశం ఉంది. ఫిజికల్ కెమిస్ట్రీ నుంచి 35 శాతం, ఆర్గానిక్ కెమిస్ట్రీ నుంచి 35 శాతం, ఇన్%-%ఆర్గానిక్ కెమిస్ట్రీ నుంచి 30 శాతం ప్రశ్నలున్నాయి. కెమికల్ బాండింగ్, బయోమాలిక్యూల్స్, మోల్ కాన్సెప్ట్, కాటలిస్ట్స, వేవ్ లెంగ్త్, ఎస్ఎంఆర్, పొటెన్షియల్ మీటర్, కెమికల్ ఈక్వేషన్ ఎనర్జీ, రేడియో యాక్టివ్ డికే, ఆర్గానిక్ కెమిస్ట్రీ (3 ప్రశ్నలు), కోఆర్డినేట్ కాంపౌండ్, ఆక్సిడేషన్ స్టేట్‌ల నుంచి ప్రశ్నలు వచ్చాయి.

**ఫిజిక్స్, మ్యాథ్స్‌లో ఇలా..**

ఫిజిక్స్‌లో థర్మోడైనమిక్స్, ప్రొజెక్టైల్ మోషన్, ఎలక్ట్రిక్ సర్క్యూట్, డయోడ్స్, ఈఎం వేవ్స్, మోడ్రన్ ఫిజిక్స్, రే ఆప్టిక్స్, సెమీ కండక్టర్స్, హీట్ ట్రాన్స్‌ఫర్, ఏసీ సర్క్యూట్, డైమెన్షనల్ ఫార్ములా, ఫోర్స్, మూమెంట్ ఆఫ్ ఇనెర్షియా ఆఫ్ స్ఫియర్ నుంచి ప్రశ్నలు అడిగారు. మ్యాథ్స్‌లో స్టాటిస్టిక్స్, ప్రాబబిలిటీ, సింపుల్ ప్రాబ్లమ్, వెక్టార్, 3డి జామెట్రీ, షార్టెస్ట్ డిస్టెన్స్ ప్రాబ్లమ్, మాట్రిసెస్, డిటర్మినెంట్స్, బయనామియల్ థీమర్, ట్రిగ్నోమెట్రీ, క్వాడ్రాట్రిక్ ప్రొడక్ట్ ఆఫ్ ఆల్ సొల్యూషన్స్, సిరీస్, పారాబోలా, ఏరియా ఆఫ్ సర్కిల్, పెర్ముటేషన్, హైపర్‌బోలా, డిఫరెన్షియల్ ఈక్వేషన్, సర్కిల్ ఇంటర్‌సెక్టింగ్ ప్రాబ్లమ్స్ అడిగారు.

**అడ్వాన్స్‌డ్‌కు కటాఫ్ అంచనా ఇలా..**

జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు కటాఫ్ అంచనాలను పరిగణనలోకి తీసుకుంటే.. జనరల్ కేటగిరీలో 91%-%92 మార్కులు, ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో 79%-%80, ఓబీసీ కేటగిరీలో 77%-%78, ఎస్సీ కేటగిరీలో 56%-%58, ఎస్‌టీ కేటగిరీలో 42%-%44 మార్కులు కటాఫ్‌గా ఉండవచ్చని అంచనా వేస్తున్నారు

### ఈవీఎంల్లో డేటాను డిలీట్ చేయవద్దు



**న్యూఢిల్లీ:** ఎన్నికల ప్రక్రియ ముగిసి ఫలితాలు వచ్చిన తర్వాత ఈవీఎంల్లో నిక్షిప్తమై ఉన్న డేటాను డిలీట్ చేయవద్దని ఈసీకి సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈవీఎంల్లో నిక్షిప్తమైన డేటాపై అనుమానాలు వ్యక్తం చేస్తూ హరియాణా రాష్ట్ర అసోసియేషన్ ఆఫ్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్, కాంగ్రెస్ నేతలు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. డేటా డిలీట్ చేసే ప్రక్రియనుబ చేపట్టవద్దని ఎన్నికల కమిషన్‌కు ఆదేశించింది. ఎన్నికల పూర్తియిన తర్వాత ఈవీఎంలకు సంబంధించి ఎలాంటి నిర్ణీత ప్రమాణాలు పాటిస్తున్నారో చెప్పాలని ఈసీకి స్పష్టం చేసింది. 'ఓట్ల కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిపోయిందని భావించి ఈవీఎంల్లో ఉన్న డేటా తొలగించకండి. ఏవిధమైన డేటాను ఈవీఎంల నుంచి తొలగించవద్దు. అదే సమయంలో ఏ తరహా డేటాను అందులో రీలోడ్ చేయవద్దు' అని చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ఎన్నికల కమిషన్ అనేది డేటా అవసరమైన పక్షంలో కోర్టుకు సమర్పించాల్సి ఉండటంతో డేటా తొలిగించే ప్రక్రియ జరిగితే దాని వల్ల సమస్యలు ఉత్పన్నం అయ్యే అవకాశాలు ఉన్నాయని గ్రహించాలని పేర్కొంది. ఒకవేళ ఓటమి పాలైన అభ్యర్థి వివరణ కోరిన పక్షంలో ఈవీఎంల్లో ఎటువంటి ట్యాంపరింగ్ జరగలేదనే విషయాన్ని ఒక ఇంజనీర్ సాయంతో ధృవీకరించాల్సి ఉంటుందన్నారు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా. అదే సమయంలో ఈవీఎంల్లోని మైక్రో కంట్రోలర్, మెమొరీల్లో ఉన్న డేటాను తొలగించే ముందు ఏ విధానం అమలు చేస్తున్నారో 15 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ పిటిషన్‌ట్క విచారణను మార్చి 3వ తేదీకి వాయిదా వేసింది సుప్రీంకోర్టు.

### జమ్మూకశ్మీర్‌లో ఐఈడీ పేలుడు..
### ఇద్దరు సైనికుల మృతి



ఇంటర్నెట్ డెస్క్: జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు అమర్చిన ఐఈడీ బాంబు పేలడంతో ఇద్దరు సైనికులు మృతి చెందగా మరో సైనికుడు గాయాలపాలయ్యారు. అఖనూర్ సెక్టర్‌లో మంగళవారం సైనికదళాలు సరిహద్దు వెంబడి గస్తీ నిర్వహిస్తుండగా మధ్యాహ్నం 3.30 సమయంలో ఈ బాంబు పేలినట్టు ఆర్మీ ఓ ప్రకటనలో తెలిపింది. పేలుడుతో తీవ్ర గాయాల పాలైన సైనికులను స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో ఓ కెప్టెన్, మరో సైనికుడు చికిత్స పొందుతూ మృతి చెందారు. మరో సైనికుడిని చికిత్స నిమిత్తం గగన మార్గంలో ఆర్మీ ఆసుపత్రికి తరలించామని, అతడికి ప్రాణాపాయం తప్పిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. మరో వైపు ఘటన తరువాత సైన్యం ఆ ప్రాంతంలో అదనపు దళాలను మోహరించింది. ఎల్‌ఓసీ వెంబడి తనిఖీలను ముమ్మరం చేసింది. పేలుడు ఘటన గురించి జమ్మూలోని వైట్ నైట్ కోర్ యూనిట్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన సైనికులకు వందనాలు అర్పిస్తున్నామని పేర్కొంది. కాగా, రెండు రోజుల క్రితం ఖేరీ సెక్టర్‌లో ఎల్‌ఓసీ వెంబడి ఉన్న అటవీ ప్రాంతంలో దాగున్న ఉగ్రవాదులు ఆర్మీ గస్తీ దళంపై కాల్పులకు తెగబడ్డారు. సరిహద్దు దాటి దేశంలోకి అక్రమంగా చొరబడేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో ఆర్మీ ఎదురుపడటంతో వారు కాల్పులకు దిగారు. దీంతో, భారత సైనికులు కూడా ఎదురు దాడి చేశారు. ఆ తరువాత చొరబాట్ల నిలవరించే చర్యలను సైన్యం మరింత కట్టుదిట్టం చేసింది. గస్తీని తీవ్రతరం చేసింది.

### పంజాబ్ సీఎంను మార్చేయబోతున్నారా?



**న్యూఢిల్లీ:** ఢిల్లీ ఫలితం నేపథ్యంలో.. పొరుగున్న ఉన్న పంజాబ్ ముఖ్యమంత్రిని అక్కడి అధికార ఆమ్‌ఆద్మీ పార్టీ మార్చేయబోతోందంటూ ప్రచారం నడుస్తోంది. ప్రస్తుత సీఎం భగవంత్ మాన్ విషయంలో ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద కేజ్రీవాల్ అసంతృప్తిగా ఉన్నారని, హామీల అమలులో మాన్ ఘోరంగా విఫలమయ్యారని, త్వరలో ఆయన్ని తప్పించి సమర్థుడిని ఎంపిక చేయబోతున్నారన్నది ఆ ప్రచార సారాంశం. దీనిపై పంజాబ్ సీఎం మాన్ స్పందించారు. ఢిల్లీలో ఇవాళ పంజాబ్ ఆప్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, ఇతర ముఖ్యనేతలు హాజరయ్యారు. ఆ మీటింగ్ తర్వాత.. ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యే(నూతన) మజిందర్ సింగ్ సిర్సా చేసిన కామెంట్ల గురించి మాన్‌కు మీడియా నుంచి ప్రశ్నెదురైంది. దానికి ఆయన గట్టిగా నవ్వారు. వాళ్లను అలా మాట్లాడనివ్వండి అని మీడియాతో చెప్పారు. పంజాబ్ ఆప్‌లో ఎలాంటి మార్పు ఉండబోదు. ఢిల్లీ ఫలితాల తర్వాత పంజాబ్ యూనిట్ మా పార్టీ కన్వీనర్‌ను కలవాలనుకుంది. అందుకే వచ్చాం. ఇవాల్టి మీటింగ్‌లో అలాంటి అంశం కూడా ఏదీ చర్చకు రాలేదు. పంజాబ్‌లో మా ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంది. ప్రత్యర్థులు ఎన్ని రకాల ప్రచారాలు చేసినా.. మాకొచ్చిన నష్టమేమీ లేదు అని అన్నారాయన. అదే సమయంలో.. తనతో ఇరవై మంది పంజాబ్ ఆప్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారంటూ కాంగ్రెస్ నేత ప్రతాప్ సింగ్ బజ్వా చేసిన వ్యాఖ్యలపైనా మాన్ స్పందించారు. "ఆయన గత మూడేళ్లుగా ఆ మాటే చెబుతూ వస్తున్నారు. ఆ లెక్కలో ఎలాంటి మార్పు రావడం లేదు. ఒకసారి మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో.. ఆ పార్టీ ఎన్ని సీట్లు నెగ్గిందో ఆయన్ని లెక్కించుకోమనండి" అంటూ ఎద్దేశా చేశారాయన. అలాగే.. ఎన్నికల హామీలను పంజాబ్ ఆప్ ప్రభుత్వం విస్మరిస్తోందన్న విమర్శలపైనా మాన్ స్పందించారు. ఎట్టి పరిస్థితుల్లో హామీలను అమలు చేసి తీరతామని ఉద్ఘాటించారాయన. ఇదిలా ఉంటే.. 117 మంది సభ్యులున్న పంజాబ్ అసెంబ్లీలో 93 మంది ఆప్ సభ్యులు ఉండగా, 16 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు.

# స్పీడ్ పెంచేద్దాం!

-మొదటిపేజీ తరువాయి

ఉండేవాటిని ఎంపిక చేసి ఒక నివేదిక ఇవ్వాలని అన్ని శాఖలను ఆదేశించారు. వినూత్నంగా ఆలోచించాలని సూచించారు. "డబ్బుల్లేవు... ఇది చేయలేం అని మంచి ప్రతిపాదనలు, ఆలోచనలను పక్కన పడేయవద్దు. తక్కువ వ్యయంతోనే వాటిని అమలు చేయడంపై ఆలోచించండి. వాటికి కేంద్రం నుంచి ఎలాంటి మద్దతు తీసుకోవచ్చో చూడండి" అని స్పష్టం చేశారు. దీనికోసం సీఎంవో స్థాయిలో 'ఇన్నోవేషన్ సెంటర్' ఏర్పాటు చేస్తామన్నారు. అప్పటికప్పుడే సౌరభ్ గౌర్, కాటమనేని భాస్కర్, కోన శశిధర్‌తో ఒక కమిటీని ఏర్పాటు చేశారు.

**ఫిర్యాదులు ఎందుకొస్తున్నాయి?**

ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఫిర్యాదుల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. మరీ ముఖ్యంగా రెవెన్యూ, వైద్య, పోలీసు, విద్యా శాఖలకు సంబంధించి ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయని చెప్పారు. 'దీనికి కారణాలేమిటో తెలుసుకోండి. సమస్యలు పరిష్కరించండి. వాటిని సరైన కోణంలో చూడండి. అంతే తప్ప... ఫిర్యాదు చేసిన వారిపై విసుక్కోవద్దు" అని హితవు పలికారు. "ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయంటే... ఆ శాఖ సరిగా పనిచేయనట్టే లెక్క. ముఖ్యంగా రెవెన్యూ సమస్యలు లా అండ్ ఆర్డర్ సమస్యలుగా మారే పరిస్థితి వస్తోంది. నిర్దిష్ట సమయంలో వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత మీదే" అని అధికారులకు స్పష్టం చేశారు. సులువుగా, సరళంగా పౌర సేవలు అందించేందుకు ఉద్దేశించిన 'వాట్సాప్ గవర్నెన్స్'ను సమర్థంగా ఉపయోగించుకోవాలని అన్ని శాఖలను ముఖ్యమంత్రి ఆదేశించారు. ధ్రువీకరణ పత్రాలు, ఇతర సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండొద్దని స్పష్టం చేశారు. 'పాలనను సరళీకరించాలి. ఇందుకు టెక్నాలజీయే మార్గం" అని తెలిపారు.

**సూటిగా... స్పష్టంగా...**

కలెక్టర్ల సదస్సుతో పోల్చితే మంగళవారం నిర్వహించిన కార్యదర్శుల భేటీ సూటిగా, స్పష్టంగా సాగింది. సుదీర్ఘంగా సాగే పవర్ పాయింట్ ప్రజెంటేషన్లకు కళ్లెం వేశారు. కేటాయించిన సమయం పూర్తికాగానే 'మైక్ కట్' చేసేశారు. ఇక... చంద్రబాబు 'ఎవరినీ ఉద్దేశించి అనడం లేదు' అంటూనే... తాను అనాల్సిన వారికి అర్థమయ్యేలా చురకలు అంటించారు. సమయ పాలన, ఫైళ్ల కదలిక, నిర్ణయాలు తీసుకోవడంలో వేగం... తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు. కీలక శాఖల నుంచి సూక్ష్మస్థాయిలో సమాచారం తెప్పించుకున్నారు. ప్రజెంటేషన్‌లో లోపాలను అప్పటికప్పుడే ఎత్తిచూపించారు. గత ఎనిమిది నెలల్లో ఏం సాధించారు... భవిష్యత్ లక్ష్యాలు ఏమిటి అని అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ ప్రణాళిక లేకుండా వచ్చిన అటవీ, పర్యాటక శాఖ అధికారులపై ఆగ్రహించారు. అలాగే... పూర్తిస్థాయి సమాచారం లేకుండా వచ్చిన వారినీ మందలించారు. 'తర్వాత చెబుతామంటే... ఇప్పుడు మీటింగ్ పెట్టడం ఎందుకు?' అని ప్రశ్నించారు. అటవీశాఖ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. "మేం ఒక్కో ఇటుక పేర్చుకుంటూ వస్తున్నాం. మీ ప్రవర్తనతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు" అని సూచించారు. ఈసారి జరిగే కలెక్టర్ల సదస్సుల్లో... జిల్లా కలెక్టర్ల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుని వారికి గైడ్ చేయాలే తప్ప.. లీడ్ చేయొద్దని చంద్రబాబు అన్నారు. శాఖల కార్యకలాపాలను నిశితంగా పరిశీలించాలని మంత్రులను కూడా ఆదేశించారు. ప్రభుత్వ పాలనకు సంబంధించి ఏడు అంశాలపై అందరు అధికారుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఇంకా కొన్ని శాఖలపై రివ్యూ పెండింగ్‌లో ఉన్నప్పటికీ... 'మిమ్మల్ని ఇంకా ఇబ్బంది పెట్టను' అంటూ చంద్రబాబు రాత్రి 9 గంటలకు సమీక్షను ముగించారు.



**ఇవీ ఆదేశాలు...**

**ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల్లో ఆర్థికంతో సంబంధం లేనివాటిని వెంటనే పరిష్కరించాలి. అసాధ్యమైన సమస్యలు ఉంటే వాటిపై తగిన వివరణ ఇవ్వాలి.**

**ఒక్కొక్క ఉన్నతాధికారి ఒక్కో జిల్లాను దత్తత తీసుకోవాలి. రాష్ట్రంలో ఉన్న 5 జోన్లకు కూడా ఉన్నతాధికారులు వెళితే చాలా ఆలోచనలు వస్తాయి.**

**వృద్ధిరేటు (జీఎస్‌డీపీ) 15 శాతం సాధించకపోతే రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడలేదు. అది సాధించాల్సిందే!**

**ఒక ప్రాజెక్టు పనులు ప్రారంభమైతే అది ఎప్పుడు పూర్తవుతుందనే క్లారిటీ ఉండాలి. ఇందుకోసం మిషన్ కర్మయోగి, ప్రాజెక్టు మోనిటరింగ్ గ్రూప్ (పీఎంజీ)లను ఎడాప్ట్ చేసుకోవాలి.**

**ఎన్నికల ప్రణాళికలో ఇచ్చే ప్రధాన హామీలన్నీ అమలు చేయాల్సిందే.**

**ఉగాది పండుగ నుంచి 'హ్యాపీ సండే' కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభిస్తాం**

**మార్చిలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్**

మెగా డీఎస్సీ నోటిఫికేషన్ మార్చిలో విడుదల చేయనున్నట్లు పాఠశాల విద్యాశాఖ తెలిపింది. 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి గతంలోనే జీవో జారీ చేశామని, జూన్ నాటికి బడుల్లో కొత్త టీచర్లు ఉంటారని వివరించింది. మంగళవారం నిర్వహించిన కార్యదర్శుల సమావేశంలో విద్యాశాఖపై ఆ శాఖ కార్యదర్శి కోన శశిధర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. జీవో 117కు త్వరలో ప్రత్యామ్నాయం తీసుకొస్తామన్నారు. గతంలో టీచర్లకు 45 రకాల యాప్‌లు ఉండేవని, వాటిని ఒక్క యాప్‌లోకి మార్చామని వివరించారు. త్వరలో టీచర్ బదిలీల చట్టం తీసుకొస్తామని, అసెంబ్లీ సమావేశాల్లో దీనిపై బిల్లు పెడతామని చెప్పారు. వీసీల నియామకం తర్వాత రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీలకు ఏకీకృత చట్టం అమలుచేస్తామని శశిధర్ పేర్కొన్నారు.

**2026 జూన్ నాటికి 5 లక్షల ఇళ్లు**

రాష్ట్రంలో 5లక్షల ఇళ్ల నిర్మాణాన్ని వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తిచేసి, వాటిని ఒకేరోజు ప్రారంభించాలని హౌసింగ్ అధికారులకు సీఎం చంద్రబాబు లక్ష్యాన్ని నిర్దేశించారు. అర్బన్, రూరల్ హౌసింగ్ శాఖలు కలిసి ఐదేళ్లలో మొత్తం ఇళ్లను పూర్తి చేయాలని ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో నిర్వహించిన మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'స్థలంతో పాటు ఇల్లు కట్టుకోవడానికి డబ్బులు కూడా ప్రభుత్వమే ఇస్తుంది. 2029 నాటికి ఇళ్లతో పాటు కరెంటు, నీళ్లు, గ్యాస్, సోలార్ సహా అన్ని సదుపాయాలు కల్పిస్తాం. వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల నిర్మాణం పూర్తయితే వాటిని లబ్ధిదారులకు ఇచ్చేయాలి. స్థలం కేటాయించి ఇళ్లు కట్టకపోతే మాత్రమే పాలసీ ప్రకారం అదే ప్రాంతంలో పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు చొప్పున అర్హులైన పేదలకు స్థలాలివ్వాలి' అని సీఎం పేర్కొన్నారు. కాగా, 2014-19 మధ్యకాలంలో మంజూరు చేసిన ఇళ్లకు నిధులు ఇవ్వడం లేదని కొంతమంది మధ్యలోనే నిర్మాణాలు నిలిపివేశారని, ఇలాంటివారు 50వేల మంది వరకూ ఉన్నారని మంత్రి పార్థసారథి చెప్పారు. వారందరినీ 2.0లోకి తీసుకురావాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో పేదల ఇళ్ల నిర్మాణంపై హౌసింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

**ఏప్రిల్ 1 నుంచి కొత్త పాస్ పుస్తకాలు**

రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఆంధ్రప్రదేశ్ రాజముద్ర ఉన్న కొత్త పాసుపుస్తకాలను ఏప్రిల్ 1 నుంచి పంపిణీ చేయాలని రెవెన్యూ శాఖ నిర్ణయించింది. భూముల రీసర్వే జరిగిన 8,680 గ్రామాల్లో జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పేరిట ఇచ్చిన పాసుపుస్తకాలను వెనక్కి తీసుకొని, వాటిస్థానంలో కొత్తగా ముద్రించిన పుస్తకాలను ఇవ్వనుంది. ఈ మేరకు మంగళవారం జరిగిన కార్యదర్శుల సమావేశంలో సీఎం చంద్రబాబుకు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ నివేదించారు. పాసుపుస్తకాలపై జగన్ బొమ్మలు ఉండటంతో వాటిని రైతులు తిరస్కరిస్తున్నారని చెప్పారు. మార్చి నాటికి సర్వేరాళ్లపై జగన్ బొమ్మలు, పేర్లు తొలగించే కార్యక్రమం కూడా పూర్తవుతుందని తెలిపారు. రెవెన్యూ సదస్సులు, రీసర్వే గ్రామాల్లో జరిగిన సభల్లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఈ నెలాఖరు నాటికి పరిష్కరిస్తామని మంత్రి పేర్కొన్నారు. ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక చట్టం కేంద్రం పరిశీలనలో ఉందని ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడి యా వెల్లడించారు. కేంద్రం ఆ చట్టాన్ని త్వరగా ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. భూముల అక్రమాల నిగ్గు తేల్చేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ల ఏర్పాటుకు త్వర లో ఉత్తర్వులు జారీ చేస్తామని, ఇప్పటికే సీసీఎల్ఏ మార్గదర్శకాలు ఇచ్చారని సిసోడియా వివరించారు.



## గ్రామ స్వరాజ్య స్థాపనకు
# చర్యలెన్నో తీసుకున్నాం

-మొదటిపేజీ తరువాయి

ఎప్పుడూ అండగా ఉంటుంది అని అన్నారాయన. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ పంచాయితీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రరెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేతలు పేర్ని నాని, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మల్లాది విష్ణు, గడికోట శ్రీకాంత్ రెడ్డి, మజ్జి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ ఎంపీపీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మరకపూడి గాంధీ, కడప మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి.. తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ రాజకీయాల్లోకి రాను

## రాజకీయాల్లోకి రీ ఎంట్రీ ప్రచారాన్ని ఖండించిన చిరంజీవి... నా రాజకీయ ఆశయాలను పవన్ కల్యాణ్ నెరవేరుస్తాడు

"పెద్దవాళ్లందరికీ దగ్గరవుతున్నాడు, వాళ్లు కూడా దగ్గరకు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు, చిరంజీవి మళ్లీ రాజకీయాల్లోకి వస్తాడేమో అని చాలామంది అనుకుంటున్నారు. కానీ అలాంటిదేం లేదు. ఇక ముందు పొలిటికల్‌గా వెళ్లడమనేది లేదు. మీరు మరో ఆలోచన పెట్టుకోవద్దు" అని చిరంజీవి అన్నారు.

సినిమాకు సంగీతం ప్రధానాకర్షణ' అని చెప్పారు. ప్రేమ, డబ్బు మానవ జీవితాలను ప్రభావితం చేస్తున్న తీరును దర్శకుడు హృద్యంగా తెరకెక్కించారు అని రాజా గౌతమ్ చెప్పారు. వినోదం, సందేశం మేళవింపుగా ప్రేక్షకులను అలరించేలా ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు దర్శకుడు నిఖిల్ చెప్పారు. సినిమా విజయంపై పూర్తి నమ్మకంతో ఉన్నామని నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా తెలిపారు.బ్రహ్మానందం, ఆయన కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటించిన 'బ్రహ్మ ఆనందం' చిత్రం ఈ నెల 14న విడుదలవుతోంది. మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహి ంచిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చిరంజీవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజకీయాల్లోకి పునరాగమనం చెయ్యబోతు న్నారంటూ తన గురించి జరుగుతున్న ప్రచారాన్ని చిరంజీవి ఖండించారు. 'చాలామందికి చాలా అనుమానాలు వస్తున్నాయి. ఎవరితో సన్నిహితంగా మెసిలినా సినీరంగానికి నా వంతు సేవలందించడానికే తప్ప దానివెనుక రాజకీయ ఆలోచన లేదు. పొలిటికల్‌గా ముందుకెళ్లడానికీ, నేననుకున్న లక్ష్యాలు, సేవలను కొనసాగించడానికి పవన్ కల్యాణ్ ఉన్నాడు. ఇక ఈ జన్మంతా రాజకీయాలకు దూరంగా ఉంటూ, సినిమాలకు అతి దగ్గరగా ఉంటూ, అభిమానులను అక్కున చేర్చుకొని ఆ కళామతల్లితోనే ఉంటాను' అని స్పష్టం చేశారు. 'బ్రహ్మానందంతో తన అనుబంధాన్ని వివరిస్తూ 'బ్రహ్మానందం ఎవరో కాదు, నా సోల్‌మేట్. ఆయన్ను విపరీతంగా ప్రేమించిన సందర్భాలున్నాయి. ఏడ్పించిన సందర్భాలున్నాయి. కోప్పడిన సందర్భాలున్నాయి. వయసులో చిన్నవాణ్ణే అయినా అవేవి ఆయన మనసులో పెట్టుకోలేదు. బ్రహ్మానందం సినిమాల్లోకి తన కొడుకులు రాజా, గౌతమ్‌ను కూడా తీసుకురావాలని రెండు మూడు సినిమాలు చేసినా అనుకున్న ఫలితమివ్వలేదు. అయినా మళ్లీ ఈ సినిమాతో ఓ ప్రయత్నం చేస్తున్నప్పుడు నావంతుగా సహకారం అందించాలనుకున్నాను. నేనే స్వయంగా ఫోన్ చేసి ఈ కార్యక్రమానికి వస్తాను అని చెప్పాను. బ్రహ్మానందంతో నా స్నేహం కలకాలం ఇలాగే కొనసాగాలి. ఈ సినిమా బాగా ఆడుతుంది. బ్రహ్మానందానికి పుత్రోత్సాహం కలుగుతుంది. దర్శకుడు నిఖిల్ ఫ్రెష్‌థాట్‌తో ఈ సినిమా చేశాడు. ఈ సినిమాతో అందరికీ బ్రేక్ రావాలి. ప్రేక్షకులు ఈ చిత్రాన్ని ఆదరించాలి' అని చిరంజీవి కోరారు. బ్రహ్మానందం మాట్లాడుతూ 'చిరంజీవిగారితో నాది నాలుగు దశాబ్దాల అనుబంధం. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే వ్యక్తిత్వం ఆయనది. మా దర్శకుడు నటీనటుల నుంచి అద్భుతమైన నటనను రాబట్టుకున్నారు

## ఏపీ లిక్కర్ స్కాం 20 వేల కోట్లు

**ఢిల్లీ:** పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్ రెడ్డి అక్రమాలపై పార్లమెంట్‌లో ప్రస్తావించినట్లు టీడీపీ ఎంపీ సానా సతీష్ తెలిపారు. వారు చేసిన అటవీ భూముల అక్రమాలు, అక్రమ మైనింగ్, లిక్కర్ స్కాంకు సంబంధించిన అంశాలను పార్లమెంట్‌లో చెప్పానన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం 2 వేల కోట్లు అయితే ఏపీ లిక్కర్ స్కాం 20 వేల కోట్లు అని సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని కోరినట్లు తెలిపారు. విచారణలో అన్ని తేలుతాయని అన్నారు.

**స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదు**

స్టీల్ ప్లాంట్ అంశంపై ఏనాడు వైసీపీ నేతలు మాట్లాడలేదని, 7 నెలల్లో రాష్టానికి ఎన్నో నిధులు తీసుకొచ్చామని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగడం లేదని స్టీల్ కేంద్ర మంత్రి స్పష్టం చేశారన్నారు. ఈ క్రమంలోనే పోలవరంపై వైసీపీకి ఎంత చిత్తశుద్ధి ఉందో ప్రజలకు తెలుసని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వం పోలవరం మొదటి ఫేస్‌లో 41 మీటర్లు నిర్మాణం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**శిక్ష అనుభవించాల్సిందే**

వైసీపీ నేతలు కేసులు నుంచి తప్పించుకోవడం కోసం ఇవ్వన్నీ మాట్లాడుతున్నారని, వైసీపీ ఎంపీలు తమ వెంట నడవాల్సిన అవసరం లేదని సూచించారు. మిథున్ రెడ్డి, ఇతరులు నేరం రుజువైతే శిక్ష అనుభవించాల్సిందేనని, రాజకీయ కక్ష సాధింపుకు దిగితే ఇప్పటికే అరెస్టు అయ్యేవారని చెప్పుకొచ్చారు.

## తెలంగాణతో పోలిస్తే జీఎస్‌డీపీలో ఏపీ రూ. 87,000 కోట్ల లోటు

-మొదటిపేజీ తరువాయి

తగు నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ-ఆఫీసు అమలుపై సమీక్షిస్తూ ఈ మాసాంతానికల్లా అన్ని శాఖలు ఈ-ఆఫీసుకు అనుసంధానం కావాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ప్రజల సమస్యలను ఓప్పిగ్గా వినాలని, వారితో దురుసుగా ప్రవర్తించ వద్దని, వారి సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ వాటి తక్షణ పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర అభివృద్ధికి "స్వర్ణ ఆంధ్ర ఏ 2047" విజన్‌ను అనుసరించి 15% వృద్ధి రేటును సాధించడా నికి, తలసరి ఆదాయం 42,000 డాలర్లకు పెంచే లక్ష్యంగా ఎటు వంటి చర్యలు చేపట్టాలో మేథోమధనాన్ని తీవ్రతరం చేసి పటిష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని ఆదేశించా రన్నారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల జిఎస్‌డిపి ఆర్థిక వ్యవస్థగా మార్చాలని, తలసరి ఆదాయం 42,000 డాలర్లకు పెంచాలనే లక్ష్యంతో 2025-26 బడ్జెట్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడేలా రూపొందించాలని సూచించార న్నారు. కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులను రాబట్టే విధంగా మంత్రులు, కార్యదర్శులు కృషిచేయాలని సూచించారు. తెలంగాణతో పోలిస్తే జిఎస్‌డిపిలో రూ. 87,000 కోట్ల లోటు ఉందని, కొనుగోలు శక్తిని పెంచాలని పేర్కొన్నారన్నారు. జిఎస్‌డిపి లక్ష్యాలను చేరుకోవడానికి వ్యూహాత్మక విధానం అవసరమనే విషయాన్ని కార్యదర్శులు గుర్తించాలన్నారు. వాట్సాప్ సేవలను భవిష్యత్తులో అన్ని శాఖలు వినియోగించాలని, ఈ యాప్ ద్వారా ప్రజల అభిప్రాయా న్ని తెలుసుకోవాలని ముఖ్యమం త్రి ఆదేశించారన్నారు. వాయిస్-ఎనేబుల్డ్ సేవలను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారని ఆయన తెలిపారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే.. కేసు నమోదు



-మొదటిపేజీ తరువాయి

అందులోభాగంగా కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకోవాలని చూశారని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం150 కొత్త బ్రాండ్లు తెచ్చామన్నారు. ఏ మద్యం కావాలో వారే.. ఇండెంట్ పెట్టుకొంటారని వివరించారు. గతంలో మద్యం సిండికేట్ చేసి విక్రయాలు జరిపింది వైఎస్ జగనేనని ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర గుర్తు చేశారు. డిస్టలరీలపై విజిలెన్స్ విచారణ జరుగుతుందన్నారు. బెల్ట్ షాపులనేవి లేవని చెప్పారు. ఓ వేళ బెల్ట్ షాపులు నిర్వహిస్తే మాత్రం కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. గత ప్రభుత్వం మద్యం తాకట్టు పెట్టి రూ. 25 వేల కోట్లు అప్పు తెచ్చారని.. అందుకు సంబంధించిన ఇంకా రూ.13 వేల కోట్లు అప్పు చెల్లించాల్సి ఉందన్నారు. ప్రతి నెల అప్పులు ఆటోమేటిక్‌గా చెల్లింపులు చేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

## ప్రభుత్వానికి రుణ మంజూరు పత్రాలు అందజేసిన హడ్కో ప్రతినిధులు

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (హడ్కో) రుణం మంజూరు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అందుకు సంబంధించిన మంజూరు పత్రాలను ఏపీ సీఆర్‌డీఏ కమిషనర్ కె.కన్నబాబుకు హడ్కో ప్రతినిధులు అందజేశారు. మంగళవారం విజయవాడలోని సీఆర్‌డీఏ కార్యాలయంలో కమిషనర్ కన్నబాబుకు హడ్కో జాయింట్ జనరల్ మేనేజర్(లా) ఎస్.ఎం. శ్రీనివాస్, జాయింట్ జనరల్ మేనేజర్(ప్రాజెక్ట్స్) కె. విజయ్ కుమార్ అందజేశారు. నేటి నుంచి నాలుగు మాసాలలో ఈ లోన్ అగ్రిమెంట్ వ్యవహారాలను పూర్తి చేసుకోవాలని ఈ సందర్భంగా కమిషనర్ కన్నబాబును హడ్కో ప్రతినిధులు కోరారు. అమరావతి నిర్మాణానికి రూ.11 వేల కోట్ల రుణాన్ని హడ్కో అందజేస్తున్న సంగతి తెలిసిందే. రాజధాని అమరావతి నిర్మాణానికి రుణం ఇచ్చేందుకు గతంలో ముంబైలో నిర్వహించిన పాలకమండలి సమావేశంలో హడ్కో ఆమోదించిన విషయం విధితమే. కూటమి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం రాజధాని అమరావతి పునర్ నిర్మాణ పనులు ఊపుందుకొన్నాయి. అయితే రాజధాని నిర్మాణానికి రుణం కోసం హడ్కోను ప్రభుత్వం సంప్రదించింది. ఆ క్రమంలో హడ్కో సీఎండీ సంజయ్ కులశ్రేష్టితో మంత్రి నారాయణ గతేడాది అక్టోబర్‌లో సమావేశమై చర్చించారు. హడ్కో నుంచి రుణం విడుదలకు ఏపీ ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలు, నిధుల వినియోగం తీరు తెన్నులను మంత్రి నారాయణ హడ్కో సీఎండీకి సోదాహరణగా వివరించారు. అనంతరం రాజధాని నిర్మాణానికి నిధుల విడుదల చేయాలని ముంబైలో జరిగిన హడ్కో సమావేశంలో నిర్ణయించారు. దీంతో రుణాల మంజూరు పత్రాలను సీఆర్‌డీఏ కమిషనర్‌కు హడ్కో ప్రతినిధులు అందజేశారు. అయితే 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అధినేత వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చారు. ఏపీకి మూడు రాజధానులంటూ ఆయన అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. దీంతో రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతులు ఆందోళనకు దిగారు. నాటి నుంచి 2024 అసెంబ్లీ నాటి వరకు ఈ ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. మరోవైపు ప్రతిపక్ష నేతగా ఇదే వైఎస్ జగన్ రాజధాని అమరావతికి అసెంబ్లీ సాక్షిగా మద్దతు ప్రకటించారు. కానీ అధికారంలోకి వచ్చి మాట మార్చి మడం తిప్పడంతో.. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి కేవలం 11 సీట్లు మాత్రమే ఓటర్లు కట్టబెట్టారు. ఇక చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం రాజధాని అమరావతితోపాటు రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని సహాయ సహకారాలు కోరింది.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# ప్రతి రైతు విశిష్ట సంఖ్యాకార్డు తప్పనిసరిగా తీసుకోవాలి...!!

**డిజిటల్ గుర్తింపు కార్డులకు రైతులు నమోదు చేసుకోండి..!!**

**కే వి బి పురం మండలం వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ కుమార్.**

స్వర్ణ సాగరం కెవిబిపురం :

భారత దేశంలోని రైతులందరికీ దేశమంతటిలో ఒకే సంయుక్త రైతు డిజిటల్ గుర్తింపు కార్డు (రైతు విశిష్ట సంఖ్య కార్డు) పంపిణీ ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన నేపథ్యంలో కె వి బి పురం మండలంలో వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ కుమార్ రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మురళీకృష్ణ కుమార్ మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా రైతు విశిష్ట సంఖ్యాకార్డును కలిగి ఉండాలని, లేకుంటే ప్రభుత్వం




అందించే ఏ పథకానికి రాయితీలకు అర్హులు కారని తెలిపారు. రైతు డిజిటల్ గుర్తింపు కార్డులు పొందడానికి ఆయా స్థానిక రైతు సేవ కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని సూచించారు. ఆధార్ పట్టాదార్ పాస్ పుస్తకం ఆధార్ కొనసంధానం అయిన ఫోన్ నెంబర్ ఉన్న సెల్ ఫోన్ తో ఈనెల 28వ తేదీ లోపు సంప్రదించాలని కోరారు. విశిష్ట గుర్తింపు సంఖ్య లేకుంటే ప్రభుత్వ పథకాలైన పంటల భీమా పిఎం కిసాన్ యోజన పంటల నష్టపరిహారం అన్నదాత సుఖీభవ వ్యవసాయ యంత్ర పరికరాలపై సబ్సిడీ ఎరువులు విత్తనాలపై పొందే రాయితీ వంటివి పొందడానికి అవకాశం ఉండదని స్పష్టం చేశారు. కేవీబీ పురం మండలంలో ఉన్న ఆర్ బి కే సెంటర్లలో రైతులు వెళ్లి గుర్తింపు కార్డులు నమోదు చేసుకోవాలని తెలిపారు. డిజిటల్ గుర్తింపు కార్డులకు నమోదు చేసుకుంటే ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి పథకం రైతులకు అందుతుందని ఈ సందర్భంగా ఏవో మురళి కృష్ణ కుమార్ తెలిపారు. ఇప్పటికే మండలంలోని అన్ని పంచాయతీల్లో దండోరా ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

# అధికారులు ప్రజల కోసం ఉద్యోగాలు చేస్తారా? లేక ప్రజాప్రతినిధుల పని కోసమే చేస్తారా....

**అధికార పార్టీ అండ ఉంటే ఫోర్జరీ సంతకాల పాస్ పుస్తకాలపై కూడా సర్వే**

**సాక్షాత్తు జిల్లా కలెక్టర్,ఆర్డివో,తహశీల్దార్ మరియు సర్వేయర్లకు ఫిర్యాదు చేసినా నకిలీ పాస్ పుస్తకంపై సర్వే ఆగేదే లేదాయే**

**వారసత్వ ఆస్తిని కాజేయాలని చూస్తున్న భూ బకాసురులకు అభయ హస్తం అందిస్తున్న రెవెన్యూ శాఖ**



స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఫిబ్రవరి / 11

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం వజినేపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని 106 సర్వే నెంబర్ నందు దొండపాడు గ్రామానికి చెందిన కలగొట్ల రామకోటమ్మ భర్త రాంరెడ్డి రెవెన్యూ రికార్డులను ట్యాంపరింగ్ చేసి తప్పుడు ధ్రువపత్రాలు మరియు రెవెన్యూ అధికారుల సంతకాల ఫోర్జరీ చేశారని బి/251/2021,2021 ఆగస్టు 6న నాటి చింతలపాలెం తహసీల్దార్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా వారిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయడం జరిగింది.ఇట్టి విషయమై నాటి చింతలపాలెం స్టేషన్ హౌస్ ఆఫీసర్ 204/2022/ఎస్ ఐ-ఆర్ 5/2022 తేదీ 30.12. 2022న కలగొట్ల రామకోటమ్మ భర్త రామిరెడ్డికి సర్వే నెంబర్ 106 నందు భూమి ఉన్నదా? ఉంటే వారికి ఏ విధంగా సంక్రమించిందని విషయంపై నివేదికను ఇవ్వవలసిందిగా చింతలపాలెం తహశీల్దార్ ఎండి వాజిద్ అలీని కోరగా లేఖ నెంబర్ బి/22/2023 తేదీ 20.01.2023న నాటి సర్వే నివేదిక మరియు మండల అదనపు గిర్దావర్ నివేదికలను జతపరిచి వజినేపల్లి గ్రామ శివారులోని సర్వేనెంబర్ 106లో కలగొట్ల రామకోటమ్మ భర్త రామిరెడ్డి పేరున ఎలాంటి భూమి లేదని తేల్చి చెప్పడం జరిగింది.అయినప్పటికీ తాతలు,తండ్రుల నుండి కాచిరాజు ఐతరాజు ప్రమీల భర్త రాం మోహన్ రావు సంక్రమించిన వారసత్వ ఆస్తిని అప్పనంగా కొట్టేయాలని రెవిన్యూ రికార్డులు ట్యాంపరింగ్ చేసిన వ్యక్తి మరలా అదే నకిలీ పాస్ పుస్తకం జత చేసి సర్వేకు దరఖాస్తు చేస్తే చింతలపాలెం తహశీల్దార్ సురేందర్ రెడ్డి మండల సర్వేయర్ తో కలిసి ఎలాంటి ఫైల్ నెంబర్ లేకుండా నోటీస్ జారీ చేయగా చింతలపాలెం తహశీల్దార్ , సర్వేయర్,హుజూర్ నగర్ ఆర్డిఓ,డివిజన్ సర్వేయర్ లకు నోటీస్ జారీ చేయడం సరికాదని తెలియపరచు సర్వే నిలుపుదల చేయాల్సిందిగా 2024 నవంబర్ 14న ,సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు 2024 డిసెంబర్ 17న విన్నవించడం జరిగింది అయినా మారని చింతలపాలెం తహశీల్దార్,సర్వేయర్ మరల బి/565/2024,1 3.12. 2024 న సర్వేకునోటీస్ జారీ చేసి 20.12.2024 న ప్రదేశంపై భూమికి సంబంధించిన రికార్డుల యుక్తంగా హాజరుకావాలని తెలియపరచగా ఇరుపక్షాలు హాజరై సర్వేయర్ ముందర పూర్తి ఆధారాలు సమర్పించగా ఇరువురు ఒకటే ప్రదేశం చూపుతున్నారని సర్వే చేయుట వీలు కాదని నివేదిక సమర్పించడం జరిగింది.

**ఎన్ని ఫిర్యాదులు చేసినా చర్యలు శూన్యం**

అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతూ వారి మన్ననలు పొందుటకు నిజమైన రైతులు బలిచేస్తున్న రెవిన్యూఎన్ని ఫిర్యాదు చేసినా దరఖాస్తులపై నేటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారులు పట్టించుకోవడంపై చింతలపాలెం అధికార పార్టీ వ్యక్తి హస్తం ఉండడం భారీగా డబ్బులు మార్పిడి జరగడం వలనే అసలు భూమిలేని వ్యక్తి ఇతరుల భూములపై వచ్చేలా అధికారులు కలగొట్ల రామకోటమ్మ భర్త రాంరెడ్డి అండగా ఉండి నడిపిస్తున్నట్లుగా 2025 ఫిబ్రవరి 12న మరల సర్వే చేయాలని హుజూర్ నగర్ డివిజన్ సర్వేయర్ నోటీస్ జారీచేయడం తో అర్థమవుతుందని ప్రమీల తెలిపారు.అధికార పార్టీలో ఉంటే ఫోర్జరీ సంతకాల పాస్ పుస్తకాలపైనైన సర్వే చేయొచ్చు అన్నట్లుగా స్వయంగా కలెక్టర్,ఆర్డిఓ,తహశీల్దార్ సర్వేయర్లకు ఫిర్యాదు చేసినా నకిలీ పాస్ పుస్తకం పై సర్వే ఆగేది లేదని అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లతో నిజమైన రైతులకు ఇబ్బందులు ఎదురు అవుతున్నా పట్టించుకునే వారే లేరని తాతల,తండ్రుల నుండి సంక్రమించిన ఆస్తిని అప్పనంగా కొట్టేయాలని చూస్తున్న వైనం పై పలు కథనాలు పత్రికలలో వచ్చినా ఎన్ని ఫిర్యాదులు చేసిన అధికారులు మాత్రం అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతూ వారి కనుసనల్లో పనిచేయడం దురదృష్టకరమని హుజూర్ నగర్ సివిల్ జడ్జ్ (జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్) 2024 మార్చి 28 న ఓఎస్ నెంబర్ 382/2021 ద్వారా జడ్జిమెంట్ ఆదేశాలు ఉన్నా భూమిని కాజే సేందుకు పన్నాగం పన్ని సర్వేల పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని కాచిరాజు ఐతరాజు ప్రమీల భర్త రాం మోహన్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నత అధికారుల స్పందించి రికార్డు ట్యాంపరింగ్ చేసిన వ్యక్తులకు సహకరిస్తున్న మండల స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు చర్యలు తీసుకోవాలని ప్రమీల కోరారు.ఈ విషయాన్ని హుజూర్ నగర్ ఆర్డీఓ దృష్టికి తీసుకువెళ్లగా ఇట్టి విషయంపై పరిశీలన చేస్తానని డివిజన్ సర్వే నోటీసు ఇచ్చిన తరువాత దానిని ఆపేది లేదని తెలిపారు.

# మధుర గాయకుడు ఘంటసాల



నెల్లూరు సాగరం ఫిబ్రవరి 11

సూర్యచంద్రాదులు ఉన్నంతకాలం మధుర గాయకులు ఘంటసాల చిరస్థాయిగా నిలిచిపోతరని సీనియర్ గాయకుడు అపర ఘంటసాల పాటూరి శ్రీనివాసులు అన్నారు. కేత అంకుల్ మెమోరియల్ ట్రస్ట్ మంగళవారం ఏర్పాటుచేసిన గంటసాల వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సినిమాలకు దర్శకత్వం వహించడమే కాకుండా పాటలు పాడి ప్రజల హృదయంలో శాశ్వత స్థానం ఏర్పరచుకున్న ఘంటసాల ను ఈ దేశం ఏనాటికి మర్చిపోదన్నారు. భగవద్గీత ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందటందుకు కారణం ఘంటసాల గారి గొంతే అని ఆయన కొనియాడారు. తెలుగు రాష్ట్రం కోసం అమరుడైన పొట్టి శ్రీరాములు మరణం తెలియజేస్తూ గానం చేయడం వల్లనే తెలుగు ప్రజల్లో చైతన్యం కలిగి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. విద్యాసంస్థలలో ఘంటసాల గారి చరిత్రను తెలియజేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు కేత సుబ్బారావు. జయప్రకాష్. ప్రసాద్ బాబు. ఆనంద్. జనార్ధన్. రామచంద్రరావు. అమనుల ఖాన్. సీనయ్య. నాగరాజు.మారి.. అంకిరెడ్డి. రఘురాం తదితరులు పాల్గొన్నారు

# ప్రేమించడం లేదని యువతిపై హత్యాయత్నం

**కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్న హుజూర్ నగర్ ఎస్ ఐ ముత్తయ్య**

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఫిబ్రవరి / 11

ఖమ్మం జిల్లా మొటమర్రి గ్రామానికి చెందిన(23) యువతి గత మూడు నెలల నుండి హుజూర్ నగర్ పట్టణంలోని తన మేనమామ ఇంటి వద్ద ఉంటూ కోదాడ రోడ్ వైపున గల దీపెన్ ఏ ఐ ఆఫీస్ నందు ప్రైవేట్ ఉద్యోగం చేస్తుండగా గతంలో పరిచయం ఉన్న తన గ్రామానికే చెందిన సుందర్ ప్రమోద్ కుమార్ సోమవారం మధ్యాహ్నం 02.30 గంటల సమయంలో బాధితురాలికి ఫోన్ చేసి మాట్లాడాలని రమ్మని కోరగా ఆమె బయటకు రాగా,తనను ఎందుకు ప్రేమించడం లేదని ఆమెతో గొడవపడి తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ బాటిల్ లో ఉన్న పెట్రోల్ ఆమెపై చల్లి చంపడానికి ప్రయత్నించినాడని పిర్యాధు ఇవ్వగా కేసు నమోదుపరిచి పరిశోదన ప్రారంబించనైనదని ఎస్ ఐ ముత్తయ్య తెలిపారు.

# రైతులందరికి విశిష్ట గుర్తింపు సంఖ్య....

పెళ్లకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 11.



వ్యవసాయ సాగు పనులు చేసే రైతులందరికీ విశిష్ట గుర్తింపు సంఖ్యను నమోదు చేయనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారిని డాక్టర్ ప్రవీణ పేర్కొన్నారు. మంగళవారం పునబాక గ్రామంలో రైతులకు గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రాష్ట్రంలోని ప్రతి రైతుకూ ఒక విశిష్ట గుర్తింపు సంఖ్యను ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. ఇందులో భాగంగా ప్రతి రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా ఫార్మర్స్ రిజిస్ట్రీ పోర్టల్ నందు రైతు నమోదు కార్యక్రమం ఈనెల 10 నుండి చేపట్టడం జరుగుతుందన్నారు.

**రైతులు ఏమి చేయాలి?......**

రైతులు వెంటనే ఈ విధంగా నమోదు చేసుకోవాలి:

1. రైతు సేవా కేంద్రం (%=ాఖ%) వద్దకు వెళ్లాలి.
2. మీ పేరు, ఊరు, ఆధార్ నంబర్, పట్టాదారు పాస్ బుక్కు , మరియు ఆధార్ కి లింక్ అయిన ఫోన్ నెంబర్ వివరాలను అందించాలి.
3. నమోదు ప్రక్రియ పూర్తయ్యాక మీరు విశిష్ట గుర్తింపు సంఖ్య పొందుతారు.

ప్రత్యామ్నాయంRSKకి వెళ్లలేకపోతే, సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వివరాలు చెప్పండి. ఓటీపీ ద్వారా మీ నమోదు పూర్తి చేసుకోవచ్చు.

విశిష్ట గుర్తింపు సంఖ్య ఎందుకు అవసరం?(రైతు డిజిటల్ గుర్తింపు కార్డు).........

విశిష్ట గుర్తింపు సంఖ్య లేకపోతే మీరు

ఈ పథకాలకు అర్హులు కాదు:

1) పంటల బీమా
2) పీఎం కిసాన్ యోజన
3) పంటనష్ట పరిహారం
4)అన్నదాత సుఖీభవ
5)వ్యవసాయ యంత్ర పరికరాలపై రాయితీలు

మొదటగా సొంత పొలం రైతులకు,

పి ఎం కిసాన్ లబ్ధిపోంధే రైతులకు చేయటం జరుగుతుంది. తరువాత కౌలుదారులు, ఇతర రైతులకు చేస్తారు. రైతులందరూ వెంటనే ఫార్మర్ రిజిస్ట్రీ లో పేరును నమోదు చేసుకోవాలి. లేనిపక్షంలో ప్రభుత్వం అందించే పథకాల ప్రయోజనాలు పొందే అవకాశాలు కోల్పోతారు. ఈవిషయాలను ఇతర రైతులకు కూడా తెలియజేయండి మరియు వారికి సహాయం చేయాలనుకోరారు.

# బాధిత కుటుంబాలను పరామర్శ ఆర్థిక సహాయం



రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు నెహ్రూ నాయక్

స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 11

డోర్నకల్ మండలంలో పలు బాధిత కుటుంబాలను మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్, పరామర్శించి ఆర్థిక సాయం అందించారు.. చిలుకోడు గ్రామం లో అనారోగ్యంతో మృతి చెందిన గోరి బిక్షం కుటుంబాన్ని ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇస్లావత్ భాష,అలాగే అనారోగ్యంతో మృతి చెందిన విజయ కుటుంబన్ని మరియు కన్నెగుండ్ల లో మృతి చెందిన గడ్డం బుచ్చి రామయ్య,కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# జయప్రకాష్ నాయుడు ను సన్మానించిన బుసా నాగరాజు గౌడ్



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 11

చిత్తూరు భాస్కర్ హోటల్ అధినేత బంగారుపాళ్యం మండల టిడిపి అధ్యక్షులు యన్.పి.జయప్రకాష్ నాయుడు ను మర్యాద పూర్వకంగా కలిసిన చిత్తూరు జిల్లా కల్లుగీత కార్మికులు మద్యం షాపు డ్రా లో గెలుపొందిన చిత్తూరు పార్లమెంటు టిడిపి ఈడిగ బిసి సాధికార సమితి అధ్యక్షులు బుసా నాగరాజ గౌడ్ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా ఈడిగ గౌడ్ సంఘం అధ్యక్షులు మద్దిలేటి క్రిష్ణమూర్తి గౌడ్, ప్రధాన కార్యదర్శి తుమ్మల గోపి గౌడ్, ఉపాధ్యక్షులు బుసా జనార్ధన్ గౌడ్, గౌడ్ సంఘం సీనియర్ నాయకులు మహేంద్ర గౌడ్ నీరజాక్షులుగౌడ్ మురళి గౌడ్ ధీనదయాళ్ గౌడ్ భూపతి గౌడ్ వరదయ్య గౌడ్ అలేఖ్య గౌడ్ సంఘం సభ్యులు కలిసి సన్మానించారు

# చిత్తూరు జిల్లా,వి కోట అభివృద్ధిపై ముఖ్యమంత్రిని మంగళగిరి టిడిపి ఆఫీసులో కలిసిన మాజీ జడ్పిటిసి చౌడప్ప

వీకోట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 11



చిత్తూరు జిల్లా వీకోట మండలంలోని ప్రధానమైన సమస్యలైన వీకోట ప్రభుత్వాసుపత్రిలో 100 పడకల ఆసుపత్రిగా పెంపు చేయడం, హంద్రీనీవా కాలువ ద్వారా అన్ని చెరువులకు నీరు నింపడం, రైతులకు నీటి సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి త్రాగునీరు సాగునీరు కరువు లేకుండా మండలంలో పంట పొలాలతో సస్యశ్యామలంగా ఉండాలని, వీ కోట ఆర్టీసీ బస్టాండ్ పూర్తిస్థాయిలో అభివృద్ధిపరిచి ప్రయాణికులకు సౌకర్యవంతంగా అందుబాటులోనికి తీసుకువచ్చి మరియు, వీ కోట రోజురోజుకి వాహనాల రద్దీ పెరిగిపోయి వీకోట ప్రధాన రహదారి లో వాహనదారులు మరియు పాదాచారులు చాలా ఇబ్బందికి గురి అవుతున్నారు కావున, వి కోటకు సంబంధించిన బైపాస్ రోడ్డు తూర్పు వైపునే వచ్చే విధంగా చూడాలని, వీకోట మండలాన్ని అభివృద్ధి వైపు నడిపించాలని, ఇంకను వీకోట ప్రభుత్వ ఆసుపత్రిలో కావలసిన అధునాతన సౌకర్యాలను అందుబాటులోనికి తీసుకురావాలని మండలంలో పెండింగ్ ఉన్నటువంటి శీతల గిడ్డంగిని వెంటనే పూర్తి చేయించి రైతులకు అందుబాటులోకి తీసుకు రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి చౌడప్ప వివరించినారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# నా భూమి నాకు ఇప్పించండి మహాప్రభో



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 11**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని తుంబకుప్పం గ్రామానికి చెందిన నిరుపేద రైతు చంద్రమౌళి మంగళవారం పత్రిక విలేకర్లతో మాట్లాడుతూ బంగారుపాళ్యం మండలం తుంబ రెవిన్యూ గ్రామపంచాయతీలో సర్వే నెంబరు 132-2 లోగల 4.59 ఎకరాల భూమి జమీందారీ వ్యవస్థ ద్వారా మాకు సంక్రమించి 1959వ సంవత్సరంలో ప్రభుత్వం ద్వారా సెటిల్మెంట్ పట్టా మంజూరు చేయబడింది. ఆ భూమికి 1989లో గ్రామీణ బ్యాంకు ద్వారా లోను మంజూరు చేయబడింది. లోను కట్టకపోవడంతో మా తండ్రి ఆంజనేయులు మరణానంతరం కోర్టు ద్వారా బ్యాంకు వారు నా నుండి వసూలు చేశారు. ఆ తర్వాత బ్రతుకుతెరువు నిమిత్తం కొన్ని సంవత్సరవలు నేను నా కుటుంబముతో కలిసి వేరొక ఊరికి వలస వెళ్లగా ఈచ్చేరు పల్లి గ్రామానికి చెందిన కొందరు నా భూమి ని అక్రమంగా ఆక్ర మించుకొని సెటిల్మెంట్ పట్టాలు ఉన్నప్పటికీ డీకేటి పట్టాలను తెచ్చుకున్నారు. దీనిపై నేను కోర్టు ద్వారా పోరాడగా 2004 సంవత్సరంలో నాకు అనుకూలంగా తీర్పు వచ్చింది. ప్రత్యర్థులు అప్పీలకు వెళ్లడంతో తిరిగి 2015 వ సంవత్సరంలో కోర్టు నాకు అనుకూలంగా తీర్పు ఇచ్చి భూమిని స్వాధీనపరిచింది. అయినను ఆక్రమణదారులు దౌర్జన్యంగా నన్ను భూమిలోనికి ప్రవేశింపనియ్యకుండా చేస్తున్నారు. ఈ విషయమై బంగారుపాళ్యం తాసిల్దారు ఆర్డిఓ లను వేడుకోగా వారు న్యాయం చేయకుండా కాలయాపన చేస్తూనే ఉన్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి నిరుపేద వృద్ధుడినైన నాపై జాలి చూపి నా భూమిని నాకు ఇప్పించవలసిందిగా పత్రికా ముఖంగా వేడుకున్నాడు

# ప్రజలను నమ్మించి మోసం చేసిన ఘనుడు చంద్రబాబు..

## డిసిసిబి మాజీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి...

**పెళ్ళకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 11.**



ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పేరుతో అబద్ధాలు చెప్పి రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేసిన ఘనుడు చంద్రబాబు నాయుడు అని డిసిసిబి మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఘాటుగా విమర్శించారు. మంగళవారం చిల్లకూరులోని వైకాపా కార్యాలయంలో ఆయన మాట్లాడారు.ప్రజలను నమ్మించి మోసం చేసిన దగా కోరు చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఆరోపించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2024 ఎన్నికల ప్రచారంలో భాగంగా మహాశక్తి పేరుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆడబిడ్డలకూ వరాల జల్లు కురిపిస్తున్నానని బహిరంగ సభలలో నోటికి తోచినట్లు ఆడబిడ్డలను ఆదుకుంటామని, 18 సంవత్సరాల నిండిన ప్రతి ఆడబిడ్డకు1500 రూపాయలు, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం అందిస్తామని బూటకపు మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి ఎన్నికలలో ఓట్లు వేపించుకొని నేడు దారుణంగా ఆడబిడ్డలను మోసం చేసిన మోసకారి చంద్రబాబు నాయుడు అని కామిరెడ్డి విమర్శించారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అంటూ సూపర్ సిక్స్ పథకాలపై వాడవాడలా బహిరంగ సభలు నిర్వహించి ఊదరగొట్టి నేడు ఎన్నికల మేనిఫెస్టోని చెత్త బుట్టలో పారవేసి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేమని రోజుకో కొత్త నాటకానికి తెర లేపుతూ ప్రజలను నట్టేట ముంచిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. దత్తపుత్రుడు అధికార దాహంతో రాష్ట్రాన్ని దోచుకోవాలనే కుతూహలతో ఎన్నికల ముందు నోటికి వచ్చిన హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తానని చెప్పి నేడు చేతులెత్తేసి అవినీతి అక్రమాలకు తెరలేపుతు కూటమి ప్రభుత్వ నాయకులకు ఎంతవరకు సమంజసం అని సత్యనారాయణరెడ్డి ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి 2019 ఎన్నికల ప్రచారం, పాదయాత్రలో భాగంగా అనేక సంక్షేమ పథకాలతో కూడిన మేనిఫెస్టోని విడుదల చేసి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను 98% అమలు చేసిన ఘనత ఒక్క జగన్ మోహన్ రెడ్డి గారికి దక్కిందని ఆయన కొనియాడారు. రెండున్నర ఏళ్ల పాటు కరోనా విలయ తాండవం చేసిన ఎక్కడ కూడా వెనుకడుగు వేయకుండా చెప్పిన హామీలను చెప్పినట్లుగా అమలు చేసి రాష్ట్రంలో ఐదేళ్లపాటు ప్రజా పరిపాలన సాగించిన నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. అమ్మఒడి, వాహన మిత్ర, వైయస్ ఆర్ ఆసరా, వైయస్ ఆర్ చేయూత, జగనన్న గోరుముద్ద, వైయస్ ఆర్ పెన్షన్, వైయస్ ఆర్ రైతు భరోసా, జల యజ్ఞం, ఫీజు రియంబర్స్మెంట్, లాంటి ఎన్నో అద్భుతమైన నవరత్నాలను అందించిన ఏకైక నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని తెలియజేశారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం సిగ్గు తెచ్చుకొని ప్రజలకు ఎన్నికల ప్రచారంలో భాగంగా అమలు చేస్తామని చెప్పిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# మైనర్ బాలికను గర్భవతిని చేసి పెళ్లికి నిరాకరించిన యువకులపై ఫోక్సో కేసు నమోదు..!!

**స్వర్ణ సాగరం కెవిబిపురం :**

మైనర్ బాలికను గర్భవతిని చేసి పెళ్లికి నిరాకరించిన యువకులపై ఫోక్సో కేసు నమోదైన సంఘటన తిరుపతి జిల్లా కెవిబిపురం మండలంలో చోటు చేసుకుంది. కే వి బి పురం మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐ (సబ్ ఇన్స్పెక్టర్) నరేష్ తెలిపిన సమాచారం మేరకు కే వి బి పురం మండలంలోని కాలంగి గ్రామానికి చెందిన పాలూరు ధర్మయ్య మల్లీశ్వరి దంపతుల కుమార్తె పాలూరు మునెమ్మ (16) అనే మైనర్ బాలిక కుటుంబ ఆర్థిక స్థితిగతులను తిరిగి కుటుంబ పోషణ నిమిత్తం గ్రామస్తులతో కలిసి రేణిగుంట వర్ష ఫ్రూట్స్ ఫ్యాక్టరీలో నెలసరి కూలీగా గతంలో వెళుతున్న సమయంలో అదే ఫ్యాక్టరీలో గాజుల మాండ్యం ఎస్సీ కాలనీకి చెందిన హరి వసంత కుమారుడు ఆసాది ప్రవీణ్ (28) కూడా వర్ష ఫ్రూట్స్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ మునిమ్మ ను పరిచయం చేసుకుని ప్రేమకలాపాలు కొనసాగించాడు. మాయ మాటలతో పెళ్లి చేసుకుంటానని లొంగదీసుకుని గర్భవతిని చేశాడు. ప్రస్తుతం మైనర్ బాలిక మునెమ్మ ఎనిమిది నెలల నిండు గర్భిణి. న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించిన నేపథ్యంలో పుత్తూరు డి.ఎస్.పి రవికుమార్ నారాయణ రూరల్ సిఐ రవీంద్ర ఆదేశాల మేరకు కే వి బి పురం మండల ఎస్సై నరేష్ ప్రవీణ్ పై ఫోక్సో కేసు నమోదు చేశారు. న్యాయం కోసం మునెమ్మ పలు పర్యాయాలు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగిన నేపథ్యంలో 2025 జనవరి 22వ తేదీ ప్రవీణ్ ఎత్తుగడలు వేసి తప్పించుకోవడానికి వెళ్లి నాటకమాడి మునెమ్మ సొంత గ్రామమైన కాలంగికి వెళ్లి తాళి కట్టినట్లు మునెమ్మ తెలిపింది. ఇక అప్పట్నుంచి ఇంటికి రాకుండా తప్పించుకు తిరుగుతున్న నేపథ్యంలో గర్భవతిగా ఉన్న మునెమ్మ తనకు జరిగిన తీవ్రమైన అన్యాయానికి న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించిన నేపథ్యంలో ప్రవీణ్ పై పోలీసులు ఫోక్సోకేసు నమోదు చేశారు. మునెమ్మ కుటుంబం బిసి (జంగం)కులానికి చెందిన నిరుపేద కుటుంబసభ్యులు. గతంలో మునెమ్మ ఒక్క సంవత్సరం బిడ్డగా ఉన్నప్పుడు మునెమ్మ ను కన్న తల్లిదండ్రులు ఎవరో తెలియదు కానీ మునిమ్మను చంపే ప్రయత్నం ముళ్లపదల్లో చేస్తున్న సమయంలో పెంపుడు తల్లిదండ్రులు ధర్మయ్య మల్లీశ్వరి చూసి బిడ్డను రక్షించి అప్పటినుంచి మునిమ్మను పెంచి పెద్ద చేశారు అప్పట్లో మునెమ్మ తల్లిదండ్రులు ఎవరో కూడా తెలియకుండా అప్పట్లో వెళ్లిపోయారు. ధర్మయ్య మల్లీశ్వరి వద్ద పెరిగిన మునెమ్మ కుటుంబ పేదరికం దృష్టిలో ఉంచుకొని పని కోసం కంపెనీకి వెళ్లి మాయమాటల్లో పడి నిండు గర్భిణిగా నిలబడి న్యాయం కోసం ఆర్జిస్తున్న నేపథ్యంలో పోలీసులు మునెమ్మకు న్యాయం చేయుట కొరకు ప్రవీణ్ పై ఫోక్సో కేసు నమోదు చేశారు.

# చప్పిడి సావిత్రి పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియామకం



**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఫిబ్రవరి / 11**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మాధవ రాయుని గూడెం గ్రామానికి చెందిన చప్పిడి సావిత్రి రెండోసారి ఎన్నికయ్యారు.జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబా ఆదేశాల మేరకు మహిళా కాంగ్రెస్ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షురాలిగా చప్పిడి సావిత్రిని నియమిస్తున్నట్లు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు ప్రకటించారు.హైదరాబాద్ గాంధీ భవన్లో సోమవారం సమావేశమైన మహిళా కాంగ్రెస్ ముఖ్య నేతల సమక్షంలో జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబ ,అధ్యక్షురాలు సునీతా రావు మరియు జిల్లా అధ్యక్షురాలు అనురాధ కిషన్ రావులు చప్పిడి సావిత్రికి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా చప్పిడి సావిత్రి మాట్లాడుతూ ఒక దళిత మహిళకు రెండో సారి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలిగా గుర్తింపు నివ్వడం తెలంగాణ రాష్ట్ర భారీ నీటి పారుదల,పౌర సరఫరాల శాఖల మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మరియు అసెంబ్లీ అంచనాల కమిటీ చైర్ పర్సన్,కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిల గొప్పతనానికి నిదర్శనమని తెలుపుతూ వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు మరియు జిల్లా అధ్యక్షురాలు అనురాధ కిషన్ రావుల సహకారంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ,మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బాలికల గురుకులానికి బ్లీచింగ్ వితరణ



**స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి,**

శ్రీకాళహస్తిలోని స్థానిక కాసాగార్డెన్ బాలికల గురుకులానికి శ్రీకాళహస్తి మండలం చుక్కలనిడిగిల్లు గ్రామానికి చెందిన బీటెక్ విద్యార్థి చుక్కల పవన్ కుమార్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం 50 కేజీల బ్లీచింగ్ పౌడర్ ను వితరణగా అందజేశారు. ఆ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న పవన్ కుమార్ చెల్లి చుక్కల గీతిక చేతుల మీదుగా బ్లీచింగ్ ను గురుకులం ప్రిన్సిపాల్ మాధవీలత కు అందించారు. గురుకులం పరిశుభ్రతకు బ్లీచింగ్ ను వినియోగించాల్సిందిగా కోరారు. ఉపాధ్యాయులు కోటీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# "మృతురాలి కుటుంబానికి 'అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత




## సేవాభిమాని దొడ్ల మల్లికార్జున్ రూ 5000 ఆర్థిక సాయం

**ఇందుకూరుపేట స్వర్ణసాగరం ఫిబ్రవరి 11**

మండలంలోని కుడితిపాలెం పెద్ద సంగం లో రేవుల పోలమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సేవాభిమాని దాత అమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు దొడ్ల మల్లికార్జున్ ఆ కుటుంబానికి రూ 5000 ఆర్థిక సాయం అందజేశారు. తమ ట్రస్ట్ కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సంపూర్ణ సహకారంతో ఏర్పాటుచేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మల్లికార్జున్ తెలిపారు

మల్లికార్జున్ చేస్తున్న సేవా కార్యక్రమాలను స్థానికులు కొనియాడుతున్నారుఈ వితరణ కార్యక్రమంలో శేషయ్య వెంకయ్య టిడిపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు



## డోర్నకల్ సీఐ రాజేష్

**స్వర్ణ సాగరం డోర్నకల్ ఫిబ్రవరి 11**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సిఐ భూక్య రాజేష్, అన్నారు. మంగళవారం డోర్నకల్ మున్నేరు వాగు పరిసరాలలో అక్రమ ఇసుక రవాణా చేసే ప్రాంతాలను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే పిడిపిపీ మరియు మైనింగ్ ఆక్ట్ లాంటి కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి వాహనాలను కోర్టుకు జప్తి చేయడం జరుగుతుందన్నారు. ఇసుక అక్రమ రవాణా నిరోధించేందుకు 100కు డయల్ చేసి పోలీస్ వారికి సమాచారం అందించి, ఇసుక అక్రమ రవాణా నిరోధానికి పోలీసులకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పోలీస్ వారి సూచనలకు విరుద్ధంగా ఎవరైనా అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్సై ఉమా, ప్రొబేషనరీ మౌనిక,పోలీస్ సిబ్బంది ఉన్నారు

# స్విమ్స్ ఆధ్వర్యంలో సదాశివపురం, ఆరెలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కు విశేష స్పందన

## మహిళలకు మామోగ్రామ్ పరీక్షలు





**స్వర్ణ సాగరం కె వి బి పురం:**

స్విమ్స్ ఆధ్వర్యంలో మంగళవారం కెవిబి పురం పిహెచ్ సి పరిధిలోని సదాశివపురం సచివలయం, ఆరె గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్విమ్స్ సిబ్బంది క్యాన్సర్ వ్యాధిపై చిత్రపటాల ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవం తంగా జరుగుతోంది. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమాల్లో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ కఠారి కుమార్, డాక్టర్ వాణి, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ హరిత, సర్పంచులు రామ్మోహన్ వర్మ, అలివేలమ్మ, పంచాయతీ కార్యదర్శులు వరలక్ష్మి, మణి, శశికుమార్, స్థానిక నాయకులు చలపతి రాజు, రవి, మనోహర్, ఎంపిహెచ్ఈఓ రవిచంద్రరాజు, పిహెచ్ ఎన్ ఎస్.వెంకటమ్మ, ఎంఎల్ హెచ్ పిలు వి.అనిత, సాయిపద్మ, ఏఎన్ఎంలు కె.లక్ష్మి, నీలవేణి, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# "ముసునూరు వారి పాలెం లో భూ ఆధార్" సద్వినియోగం చేసుకోమన్న ఏడీఏ రాజకుమార్



**ముత్తుకూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 11**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ ఆధార్ సద్వినియోగం చేసుకోవాలని ఇందుకూరుపేట ఏడిఏ రాజకుమార్ సూచించారు. మండలంలోని ముసునూరు వారి పాలెం లో రైతు సేవా కేంద్రంలో భూ ఆధార్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ ద్వారా రైతాంగానికి ప్రభుత్వాల ద్వారా అందాల్సిన రాయితీలు లభిస్తాయన్నారు ఇందుకోసం రైతులు ఆయా సచివాలయాల ద్వారా వారి భూ వివరాలు విశిష్ట సంఖ్యను పొందేందుకుఫోన్ తో సహా ఆధార్ కార్డు భూ వివరాల రికార్డు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది గోవర్ధన్ నవీన్ రైతులు పాల్గొన్నారు

# ఏపీ మాల కార్పరేషన్ చైర్మన్ డా విజయ్ కుమార్ కి కేవిబీపురం జనసేన థామస్ ఘనసాత్కారం

**స్వర్ణ సాగరం కేవిబీపురం:**





ఆంధ్ర ప్రదేశ్ ఎస్సీ మాలకార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ విజయ్ కుమార్ తిరుమల వేంకటేశ్వర స్వామి దర్శ నానికి విచ్చేసి బయలు దేరినప్పుడు, కే వి బి పురం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు వి. థామస్ మరియు టీడీపీ సత్యవేడు యస్సి సెల్ అధ్యక్షులు వి సాదు ,జనసేన మండల ప్రధాన కార్యదర్శి కొమ్మ సతీష్ జనసేన పార్టీ తరపున ఆయన్ని పూల మాలలతో ఆర్. అండ్ .బి గెస్ట్ హౌస్ లో సత్కరించడం జరిగిన ది.డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వారసులం అయిన మనము రాజ్యాధికారానికి నోచుకోకుండా ఆర్థికంగా అభివృద్ధి చెందకుండా అని బడుగు బల హీనవర్గంగా మిగిలి పోవడానికి ప్రధాన కారణం ఎస్సీ మాల కమ్యూనిటీ ఆర్థికంగా బలపడక పోవడమే ప్రధాన కారణం మనం అందరం ఆర్థికంగా అభివృద్ధి పథం లో ఏదగాలంటే మన ఎన్డీఏ ప్రభుత్వం వచ్చే ఆర్థిక సంవత్సరం మాన ఎస్సీ కమ్యూనిటీ బలపడే విధంగా ముఖ్యంగా యువత వ్యాపారా రంగంలోనికి ప్రవేశించి ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా మన ప్రభుత్వం ప్రణాళికలు రచించి అమలు పరిచే విధంగా ముందుకు సాగుతుందని విన్నవించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఎస్సీ మాల కార్పొరేషన్ డైరెక్టర్స్ కుమారి టిడిపి ,పొన్న యుగంధర్ నాయకులు సిద్దు సింసన్,హరీష్,సందీప్,విజయ్,రాజేష్ సోము,అనిల్,ముని పాల్గొన్నారు.

# కాదేది మోసానికి అనర్హం.. తస్మాత్ జాగ్రత్త సైబర్ నేరగాళ్ళు ఉన్నారు

## సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా సైబర్ మిత్ర నెంబర్ 9121211100 సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకున్న నిస్సహాయుల ఆప్త మిత్ర.

చిత్తూరు, స్వర్ణ సాగరం,ఫిబ్రవరి 11

సైబర్ నేరాలు అనేవి సమాజంలో వేగంగా విస్తరిస్తున్న విపత్తుగా మారాయి.సాంకేతికత అభివృద్ధితో పాటు, సైబర్ నేరగాళ్లు కూడా తమ నైపుణ్యాలను పెంచు కుంటున్నారు. డేటా దొంగిలించడం, మోసపూరిత ఫోన్ కాల్స్, ఇమెయిల్ మోసాలు, సోషల్ మీడియాలో మోసాలు, బ్యాంకింగ్ డేటా దొంగిలించడం, ఆన్‌లైన్ షాపింగ్ మోసాలు, ఫేక్ సైట్లు, సోషల్ మీడియాలో భయపెట్టే సందేశాలు పంపడం వంటి నేరాలు చాలా మందిని వలలో వేసుకుంటున్నాయి.

ముఖ్యంగా, అసమర్థులైన పాస్‌వర్డ్‌లు, అవగాహన లేకుండా క్లిక్ చేసే లింక్స్, మీ వ్యక్తిగత వివరాలను పంచుకోవడం వంటి చర్యలు సైబర్ నేరగాళ్లకు సహకరిస్తాయి.అందువల్ల ప్రజలు తమ డేటాను సురక్షితంగా ఉంచుకోవడం, మోసపూరిత మెసేజ్‌లు, ఫోన్ కాల్స్‌కి సమాధానం ఇవ్వకుండా ఉండడం, ఆన్‌లైన్ లావాదేవీల్లో జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.ఇతర క్రైమ్ లతో పోలిస్తే సైబర్ క్రైమ్ నేరాలు ప్రతి ఏటా 12 శాతం పెరుగుతున్నాయి.తక్కువ డబ్బు ఇన్వెస్ట్ చేస్తే ఎక్కువ మొతం వస్తుందనే ఆశచూపించడం, డబ్బులు కడితే ఉద్యోగం ఇప్పిస్తామని మోసం చేసి పలు దఫాలుగా ఎక్కువ నగదు తీసుకోవడం, పార్ట్ టైం ఉద్యోగాలు ఇప్పిస్తామని వాట్సప్ గ్రూప్ లలో మెసేజ్ లు పంపించడం, ఇలా చాలా రకాలుగా సైబర్ మోసాలకు లోనవుతున్నారు.అలానే బ్యాంకు లావాదేవిలపై ఓటిపి నేరాలు, క్యూ ఆర్ కి స్కాన్ ఉపయోగించి లావాదేవీలు ద్వారా కూడా మోసాలు జరుగుతున్నాయి.సులువుగా ఎవరు నగదు ఇవ్వరు సులువుగా డబ్బు వస్తుంది అంటే దాని వెనుక మోసం ఉందని గ్రహించండి. 100 శాతం రెట్టింపు డబ్బుని పొందండి అంటూ ఆన్లైన్ బెట్టింగ్ యాప్ ల కు సంబంధించి లింక్ ద్వారా మోసం చేయడం జరుగుతోంది. బలమైన ఆర్థిక సైబర్ మోసాల యంత్రాంగాన్ని సృష్టించడం కొరకు ఎస్ఎంఎస్ లు, టెలిగ్రామ్ మెసేజింగ్, వాట్సాప్ మెసేజింగ్, వెబ్‌సైట్‌లు, మొబైల్ యాప్‌లు, చెల్లింపు గేట్‌వేలు, యుపిఐ, కంపెనీలు, బ్యాంక్ ఖాతాలు, క్రిప్టోకరెన్సీ మొదలైనవి ఉపయోగించ బడుతున్నాయి. వాట్సప్ బిజినెస్ ఎకౌంటు ఉపయోగించి ఒక సైబర్ నేరగాడు ఒక వ్యక్తిని మోసపూరితమైన బెట్టింగ్ యాప్ ల వలలో బంధించి లక్షల రూపాయలు కాజేసినాడు.

100 శాతం రెట్టింపు డబ్బులు వస్తాయని ప్రలోభ పెట్టే లింక్ లను ట్విట్టర్ ఎకౌంటు లకు పంపడం. ఆ లింక్ ద్వారా వాట్సాప్ బిజినెస్ ఎకౌంటు లో జాయిన్ అయి తద్వారా బెట్టింగ్ కు సంబంధించి యాప్ లలో జాయిన్ అయ్యి, మోసపూరితమైన మాటలతో డిజిటల్ రూపంలో డబ్బు ఆ వ్యక్తి ఖాతాలో జమ అవుతున్నట్లు నమ్మకం కల్గిస్తూ ఆ యాప్ లో గెలిచిన డబ్బులు ఉన్నట్టు చూపించి దానిని విత్ డ్రా చేసుకోవాలంటే కొంత డబ్బులు జమ చెయ్యాలని చెప్పి, అలా డబ్బులు వేసిన తర్వాత అది నిర్ణీత సమయంలోపు వెయ్యలేదని, దానికి ఫైన్ కట్టాలని మళ్లీ డబ్బులు వేయమని చెప్పి ఆశపెట్టి పలు సార్లు డబ్బులు వేయించుకొని ఇలా బాదితుడిని పలు మార్గాలలో ప్రలోభ



పెట్టి లక్షల రూపాయల డబ్బును వివిధ రకాల పేమెంట్ విధానాలలో సైబర్ నేరగాడు తన ఖాతాలకు బదలాయించుకొని మోసం చేస్తారు.ఈ విధంగా చిత్తూరు జిల్లాలో కొంత మంది బాదితులు సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో చిక్కి ఇంటిలోనే ఉంటూ లక్షలు సంపాదించవచ్చునని నగదు పోగొట్టుకున్నారు. యువత బెట్టింగ్ కి బానిస అయ్యి, డబ్బులు పోగొట్టుకొని చివరికి ఆత్మహత్య వరకు వెళ్తున్నారు, విద్యార్థులు ఉన్నత చదువులు చదివి కూడా ఇలాంటి బెట్టింగ్ లలో పాల్పడి పోలీస్ రికార్డులలో నమోదు కావడం వలన వారి భవిష్యత్తు ప్రశ్నార్థక మవ్వడంతో పాటు, పదే పదే ఇలాంటి నేరాలలో పాల్పడితే వారి పైన షీట్ ఓపెన్ చేయడం జరుగుతుంది. కావున ఇటువంటి సామాజిక రుగ్మతలకు యువత దూరంగా వుండాలని, తల్లి తండ్రులు పిల్లల ప్రవర్తన మరియు వారి అలవాట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

**జాగ్రత్తలు పాటించండి:** మహిళలు/యువతులు ఆన్లైన్ స్నేహల పట్ల జాగ్రత్తగా ఉండండి. సైబర్ నేరస్థులు మీతో స్నేహం చేయడానికి తరచుగా నకిలీ ప్రొఫైల్లను సృష్టిస్తారు.ఫేస్బుక్ స్నేహితుడిని విశ్వసించవద్దు.అసలు అనుమానం రాకుండా వచ్చిన కాల్స్‌కి, మెసేజ్‌లకు సమాధానం ఇవ్వకుండా ఉండటం మంచిది.మీ వ్యక్తిగత వివరాలను ఎవరికీ వెల్లడించవద్దు.ఒకే ఒక్క క్లిక్ మీ డేటాను అపహరించగలదు. ఇ–మెయిల్, ఎస్ఎంఎస్, సోషల్ మీడియాలో వచ్చిన అనుమానాస్పద లింక్స్‌ను క్లిక్ చేయకండి. మీపర్సనల్ డేటాను దొంగాలిస్తారు.మీ పాస్‌వర్డ్ లు భద్రంగా ఉంచుకోండి. వాటిని ఎవరితోనూ పంచుకోవద్దు. ఎప్పటికప్పుడు మీ పాస్‌వర్డ్ లను మారుస్తూ ఉండండి.యువత పార్ట్ టైమ్ జాబ్ ఆఫర్లు, ఇంటర్నెట్/మెసేజింగ్ ప్లాట్ ఫామ్ లు మొదలైన ఇతర ప్రకటనలకు ఆకర్శితులవుతుంటారు.వారి ఆశను అవకాశంగా తీసుకొని తక్కువ సమయంలో డబ్బు రెట్టింపు అవుతుందని అధిక జీతం లేదా కమీషన్లు లేదా అధిక రాబడి వస్తుందని స్కామర్లు వాగ్దానం చేస్తారు.ప్రకటనలు/ఎస్ ఎం ఎస్ ల ద్వారా సాధారణంగా ఒక లింక్ ఉంటుంది. ఇది నేరుగా టెలిగ్రామ్/వాట్సాప్ చాట్ లో చేరమని వారిని అడుగుతారు. పార్ట్ టైమ్ ఉద్యోగాల పేరిట విదేశీ నంబర్ల నుండి వచ్చే మోసపూరిత వాట్సప్ సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండండి.అత్యాశకు పోయి మీ విలువైన డబ్బును పోగొట్టుకోవద్దు

**లోన్ యాప్స్ తో జాగ్రత్త//..**లోన్ ఆప్స్ ద్వారా లోన్ తీసుకుంటే మీరు జీవితాంతం బాధపడాల్సి వస్తుంది.

**తీసుకోవలసిన జాగ్రత్తలు ../**మీ స్మార్ట్ ఫోన్ నందు ప్లే స్టోర్ నందు ఫేక్ లోన్ అఫ్స్ ఇన్స్టాల్ చేసుకోవద్దు.లోన్ యాప్ లకు మీ ఫోన్లోనికెమెరా,కాంటాక్ట్, ఎడియా ,గ్యాలరీ,లోకేషన్ పర్మిషన్, ఆధార్, ఓటిపిలను ఇవ్వకండి.ఈ



పర్మిషన్ లు అడుగుతున్నారంటే ఆ యాప్ ప్రమాద కరమని గుర్తించండి తద్వారామీ ఫోన్ లోని వ్యక్తిగత సమాచారాన్ని, ఫోన్ నెంబర్లను ఫోటోలను ముందుగా దొంగలిస్తారు.వ్యక్తిగత సమాచారం ఆధారంగా మీ ఫోటోలను అశ్లీలంగా మార్ఫింగ్ చేసి మీ బంధువులకు, స్నేహితులకు పంపిస్తామని బ్లాక్ మెయిల్ చేస్తూ ఎక్కువ డబ్బు కోసం వేధిస్తారుమీరు తీసుకున్న లోన్ చిన్నదే. కానీ ఎంత డబ్బు చెల్లించినా ఇంకా బాకి ఉన్నారంటూ బ్లాక్ మెయిల్ చేస్తారు.ఈ బ్లాక్ మెయిలింగ్ వల్ల డబ్బు కట్టలేక అనేక మంది అనవసర భయంతో ఆత్మహత్యలకు పాల్పడవద్దు అటువంటి అపరచితుల వ్యక్తుల నుండి వచ్చే విదేశి నెంబర్ కలిగిన ఫోన్ కాల్స్ ఉదాహరణ –(0631 4464561764) స్వీకరించవద్దు.డిజిటల్ అరెస్ట్ కు సంబందించి.సైబర్ నేరగాళ్ళు మొదటగా మన ఇన్ఫర్మేషన్ ను సోషల్ మీడీయా/డేటా బేస్/వేరే ఏదైనా పద్ధతుల నుండి కలెక్ట్ చేసుకుంటారు.సైబర్ క్రైమ్ నేరగాళ్ళు మొదటగా మనకు కాల్ చేసి మీ మీద ఒక పార్సెల్ వేరే దేశంకు బుక్ అయింది అందులో మాదక ద్రవ్యాలు వున్నాయి, అందుకు సంబంధించిన ఎవిడెన్స్ మా దగ్గర వున్నవి మరియు మీ మీద కేసు రిజిస్టర్ చేయడం జరిగింది అని చెప్పుతారు .మనం నమ్మకపోయే సరికి వాళ్ళు వెంటనే మన దగ్గర ప్లేస్టోర్ నుంచి స్కైప్ ఇన్స్టాల్ చేయిస్తారు.సైబర్ నేరగాళ్ళు నేరుగా వీడియో కాల్ చేసి బ్యాక్ గ్రౌండ్ నిజమైన పోలీస్ లు లాగే నమ్మేలా చేస్తారు.సైబర్ క్రైమ్ నేరగాళ్ళు మీ మీద అరెస్ట్ వారెంట్ వుంది అని మనకు ఫేక్ డాక్యుమెంట్స్ పంపుతారు, అది నిజమే అని మనం నమ్మి మనం వాళ్ళు చెప్పిన విధంగా చేసేలా ప్రేరేపిస్తారు.తరువాత వాళ్ళు కేసు నుండి తప్పించాలంటే, చెప్పిన విధంగా అమౌంట్ ను వెంటనే వారి అకౌంట్ కు పంపమని, ఈ విషయంను ఎవరితోను చర్చించవద్దు అని చెప్తారు.తస్మాత్ జాగ్రత్త .....సోషల్ మీడియా,అంతర్జాలం వాడకంపై అవగాహన, అప్రమత్తం అవసరం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్. ఐ ఎ ఎస్ ప్రస్తుత సమాజంలో సోషల్ మీడియా వాడకం ఎక్కువగా కలదని మరియు అంతర్జాలం వాడకంపై యువత, పెద్దలు, పిల్లలు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని, దీనిపై అవగాహన పెంచుకొని ప్రమాదాల భారీన పడకుండా అప్రమత్తంగా వ్యవహరించేందుకు జిల్లా యంత్రాంగం పోలీసు శాఖ సమన్వయంతో సైబర్ క్రైమ్ లపై ప్రధానంగా విద్యార్థులకు ఉపాధ్యాయుల ద్వారా అవగాహన పెంచేందుకు చర్యలు చేపడుతున్నాం .సైబర్ నేరగాళ్లు ఉన్నారు... జాగ్రత్త గా ఉండండి చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐ పి ఎస్ మీరు సైబర్ మోసగాళ్ళ బారిన పడ్డార వెంటనే మౌనం వీడి జిల్లా పోలీస్ వాట్సప్ప నెంబర్ 9440900005 కు గాని సైబర్ మిత్ర లి9121211100, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 , సైబర్ క్రైమ్ పోర్టల్ లిడబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు. సైబర్ క్రైమ్. గవ్ . ఇన్ జిల్లా పోలీసు కార్యాలయం, చిత్తూరు నందు పని చేస్తున్న సైబర్ సెల్ కు గాని నేరుగా వచ్చి ఫిర్యాదు చెయ్యవచ్చు

# పంచాయతీ కార్యాలయంలో కార్మికుల ధర్నా



రేణిగుంట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 11

రేణిగుంట పంచాయతీ కార్మికులు ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించనంత వరకూ తమ విధులను బహిష్కరిస్తున్నట్లు కార్మిక సంఘం ముక్త కంఠంతో తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించుకునే విధులకు హాజరవుతామని అంత వరకు తమ విధులను బహిష్కరిస్తున్నట్లు భీష్మించారు. తమ న్యాయమైన కోరికలను తెలుపుతూ మొదటగా తమ జీతాలు పెంచవలసిందిగా, పెండింగ్ లో ఉన్న కుట్టుకూలీ వెంటనే ఇవ్వవలసిందిగా, కార్మిక సంక్షేమ నిధి అయిన తమ కార్మిక ఖాతాల్లో పిఎఫ్ కట్టినట్టు రసీదు చూపవలసిందిగా, యూనిఫామ్, సబ్బులను సక్రమంగా పంపిణీ చేయాలని మరియు ప్రమాదవశాత్తు కార్మికులకు ఆపద కలిగినప్పుడు పంచాయతీ భరించాలని డిమాండ్ చేశారు.

# ఎన్టీఆర్ వైద్య సేవలో టెనెక్తి ప్లేస్ ఇంజక్షన్ పేదలకు ఒక వరం



కోట సి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ రూప

కోట స్వర్ణసాగరం ఫిబ్రవరి 11

ఎన్టీఆర్ వైద్య సేవలో భాగంగా ప్రభుత్వం గుండె పోటు సంభవించి వారికి టెనెక్తి ప్లేస్ అందుబాటులోకి తెచ్చిందని,ఈ ఇంజక్షన్ నిరుపేదల పాలిట వరమని కోట సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ రూప పేర్కొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రూప కోట సామాజిక ఆరోగ్య కేంద్రంలో గుండెపోటు నివారణ పై మాట్లాడుతూ గుండె పోటు సంభవించిన వెంటనే అత్యవసర చికిత్స నిమిత్తం ఇచ్చే టెనెక్తి ప్లేస్ కోట సి హెచ్ సి లో అందబాటులోకి వచ్చిందన్నారు.45000 ఖరీదు చేసే ఈ ఇంజక్షన్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు.గుండె పోటు వచ్చిన ఒక గంట వ్యవధిలో ఈ ఇంజక్షన్ ఇవ్వాలన్నారు.గుండె నొప్పి, గుండె దడ,ఎడమవైపు భుజం లాగడం ,ఆయాసం,స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే 108 కు సమాచారం ఇచ్చి ప్రభుత్వం హాస్పిటల్ కు చేరుకోవాలన్నారు. తక్షణ చికిత్స తో ప్రాణాలు కాపాడుకోవచన్నారు.అలాగే సర్వ జనీన ఆసుపత్రిల్లో అంజియో ప్లాస్టీ,బైపాస్ సర్జరీ,అందుబాటులో ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసికోవాలన్నారుఈ కార్యక్రమం లో డాక్టర్ రాజశేఖర్,డాక్టర్ మాధురి, వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# హెచ్.బీ మెయింటినెన్స్ పై ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి కు శిక్షణ

చిత్తూరు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి11



చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధారాణి ఆధ్వర్యంలో బుధవరం హెచ్.బీ మీటర్ మెయింటినెన్స్" పై ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి లకు శిక్షణ నిర్వహించారు. స్టేట్ అధికారి దేవేంద్ర గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కౌమారదశ బాలికలు హెమోగ్లోబిన్ సరైన స్థాయిలో ఎలా ఉంచుకోవాలో వివరించారు. రక్తహీనత లేకుండా ఉండేందుకు, హెచ్.బీ తక్కువగా ఉన్నవారికి సుక్రోజ్ ఇంజక్షన్ ఇవ్వాలని సూచించారు.

# "రాజకీయ చాణుక్యుడు" 'పండిట్ దీన దయాల్'



వర్ధంతి సభలో ఇందుకూరుపేట బిజెపి నేతలు

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 11

అపర రాజకీయ చాణిక్యుడు పండిత్ దీన దయాలోపాద్యాయ అనిఆ మహనీయుని వర్ధంతి సందర్భంగా మంగళవారం ఇందుకూరుపేట బిజెపి నేతలు పేర్కొన్నారు.పాత్రికేయుడు సామాజికవేత్త ఆర్థికవేత్త చరిత్రకారుడు ఏకాత్మ మానవతావాదం వినిపించిన వ్యక్తి అంత్యోదయనుఅందరికీ అందించినజనసంఘ్‌పూర్వ పార్టీ అధ్యక్షులుదీన దయలో ఉపాధ్యాయ సేవలను వక్తలు కొనియాడారుఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలోస్థానిక బిజెపి నేతలు నేత్రంబాక శివప్రసాద్ అత్తిపాటి శరత్ వాకాటి ప్రసాద్ వాయుగుండ్ల కృష్ణ దొంతాలమహేష్‌పూనమల్లి వెంకటేశ్వర్లు మేనాటి చంద్రశేఖర్ నెల్లూరు వెంకట శేషయ్య కార్యకర్తలు పాల్గొన్నారు

# స్వామి వారి హుండీ లెక్కింపు

హుండీ లెక్కింపును పర్యవేక్షిస్తున్న ఆలయ ఈవో పెంచల కిషోర్

కాణిపాకం, ఫిబ్రవరి 11 స్వర్ణ సాగరం



స్వామి వారి హుండీ లెక్కింపు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి హుండీ లెక్కింపు ద్వారా 21 రోజులకు రాబడిన ఆదాయం – 1,34,68,278 రూపాయలు, బంగారం 44. గ్రాములు.వెండి 1, కిలో 5. గ్రాములు.గో సంరక్షణ హుండీ ద్వారా – 9,687 రూపాయలు.నిత్య అన్నదానం హుండీ ద్వారా – 45,694 రూపాయలు.ప్రచార రథం – 5,318.ఫారిన్ కరెన్సీ యు.ఎస్.ఎ– 183. డాలర్స్. ఆస్ట్రేలియా – 20. డాలర్స్. యూఏఈ– 355. ధీరమ్స్. కెనడా– 15. డాలర్స్. ఇంగ్లాండ్ – 70. పౌండ్స్ . యూరో – 25. యూరో

మలేషియా – 367. రింగ్గిట్స్ .ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పెంచల కిషోర్ తెలిపారు, ఈ హుండీ లెక్కింపులో పాల్గొన్నవారు, ఏఈఓలు రవీంద్రబాబు, హరిమాధవరెడ్డి, ధనంజయ, ప్రసాద్, పర్యవేక్షకులు – కోదండపాణి, శ్రీధర్ బాబు, బాల రంగస్వామి, సి,ఎఫ్,ఓ నాగేశ్వరరావు, హుండీ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం నాయుడు, దేవస్థానం సిబ్బంది, సేవకులు, యూనియన్ బ్యాంక్ కాణిపాకం శాఖ, తదితరులు పాల్గొన్నారు

# సచివాలయ పరిధిలో చిన్న తరహా పరిశ్రమను గుర్తించండి

పూతలపట్టు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 11



పూతలపట్టు మండల సచివాలయ పరిధిలో నున్న చిన్న తరహా పరిశ్రమలను గుర్తించండి అని డిడి ఎస్ డబ్ల్యూ చెన్నయ్య తెలిపారు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎం ఎస్ ఎం ఈ సుష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమంలో సమావేశానికి పాల్గొన్న సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్ లో పంచాయతీ కార్యదర్శులు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొ నారు ఈ సందర్భంగా డిడి ఎస్ డబ్ల్యూ చిన్నయ్య మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో గల చిన్న తరహా పరిశ్రమలు గుర్తించి వాటిలో ఎంతమంది పనిచేస్తున్నారు వాటన్నిటిని సర్వే చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగరాజు పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వెల్ఫేర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# బృందావనాలను వినియోగించు కోవాలి



## సూళ్లూరుపేట డివిజనల్ పంచాయతీ అధికారి రవీంద్రబాబు

స్వర్ణ సాగరం సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను ఫిబ్రవరి 15 లోపు వినియోగంలోకి తీసుకురావాలని సులూరుపేట డిఎల్పిఓ రవీంద్రబాబు కోరారు.మంగళవారం స్థానిక ఎంపీడీవో చంద్రశేఖర్,పంచాయతీరాజ్ విస్తరణాధికారి తరుణాక్ష రెడ్డితో కలిసి వానెల్లూరు, పెద్దఈటిపాకం,చిన్నఈటిపాకం,సత్యవేడు తదితర ప్రాంతాల్లో బృందావనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ రవీంద్రబాబు మాట్లాడుతూ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను మళ్లీ వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకున్నామన్నారు.తడిచెత్త,పొడిచెత్తను వేరు చేసి బృందావనాల ద్వారా సేంద్రియ ఎరువులను తయారు చేయాల్సి ఉందన్నారు.అయితే ఈ చెత్త సేకరణ, తరలింపుకు సంబంధించి పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు పెండింగ్ వేతనాలు 15వ ఆర్థిక సంఘం నిధులు ద్వారా చెల్లించాలని ఆయన పేర్కొన్నారు. ఒకవేళ ఇప్పటికే పనిచేయని గ్రీన్ అంబాసిడర్ల స్థానంలో కొత్త వారిని ఆయా పంచాయతీలు నియమించుకోవచ్చునన్నారు. అయితే నియమ నిబంధనలకు లోబడి 15వ ఆర్థిక సంఘం నిధులను ఖర్చు చేయాల్సి ఉందన్నారు.ఇందులో భాగంగా వేతనాల కోసం 30 నుంచి 50 శాతం,పారిశుద్ధ పనులకు 15 శాతం,తాగునీటికి మరో 15 శాతం ఖర్చు చేసే వెసులుబాటు ఉందన్నారు. దీంతోపాటు విద్యుత్ దీపాలకు 15 శాతం,ఇతర అవసరాలకు మరో 10 శాతం ఖర్చు చేయవచ్చును అన్నారు.ఈ నేపథ్యంలో చెత్తను తరలించే ట్రై సైకిళ్ళకు మరమ్మత్తు పనులు కూడా చేసుకోవచ్చు అన్నారు. అలాగే ఇంటి పన్ను మార్చి నెలాఖరు లోపు వసూలు చేసి 100 శాతం పూర్తి పూర్తి చేయాలన్నారు.దీనిపై డిమాండ్ నోటీసు ఇవ్వడం, చెల్లింపులు అన్నీ కూడా ఆన్లైన్లోనే జరగాలన్నారు.అలాగే మండలంలో ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు.దీంతోపాటు పంచాయతీ సెక్రెటరీ ప్రతిరోజు చేసే పనులకు సంబంధించి పిఆర్ వన్ యాప్లో అప్లోడ్ చేయాలన్నారు. చెరివి,మల్లవారి పాలెంతూర్పు,పడమర,ఆరూరు తదితర పంచాయతీల్లో బృందావనాలు నిర్మించడానికి అవసరమైన స్థలం కోసం రెవెన్యూ అధికారులకు ప్రతిపాదనలు పంపమన్నారు.ఈ కార్యక్రమంలో సత్యవేడు పంచాయతీ సెక్రెటరీ మునిరవికుమార్, జలజశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమస్యలపై జేసీ, సింఎండి లకు ఎమ్మెల్యే ఆదిమూలం వినతి





## వానెల్లూరు లో ఎంఐజి లే అవుట్ ఏర్పాటుకు జేసీ కి వినతి

## విద్యుత్ సబ్ స్టేషన్ పనులు పూర్తి చేయాలని సిఎండి కి వినతి

స్వర్ణ సాగరం సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు మండలం వానెల్లూరు వద్ద తుడా పరిధిలో (మిడిల్ ఇన్కమ్ గ్రూప్) లే అవుట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జేసీ ఛాంబర్ కు ఎమ్మెల్యే చేరుకొని ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుడా పరిధిలోని ఈ లే అవుట్ ఏర్పాటు చేయడం వల్ల మధ్య తరగతి ఉద్యోగులకు, ప్రజలకు తక్కువ ధరకు ఇంటి ప్లాట్లు అందుతుందన్నారు. తన కోరికకు జేసీ సానుకూలంగా స్పందించారని, పరిశీలించి త్వరలో ఈ భూములు పంపిణీకి చర్యలు తీసుకుంటామని జేసీ శుభం బన్సల్ తెలిపినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

### విద్యుత్ సబ్ స్టేషన్ లకు టెండర్లు పిలవండి సార్....!

అక్కడ నుండి జిల్లా ఎపిఎస్పిడీసీఎల్ కార్యాలయానికి ఎమ్మెల్యే చేరుకొని సత్యవేడు నియోజకవర్గంలో మంజూరైన నూతన విద్యుత్ సబ్ స్టేషన్ లకు త్వరగా టెండర్లు ప్రక్రియ పూర్తి చేసి పనులు చేపట్టాలని సీఎండీ కే.సంతోష రావును కోరారు. ఈ మేరకు ఆయనకు వినతిపత్రం అందించి ఎమ్మెల్యే సమస్యను వివరించారు. ఇందుకు సిఎండి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే ఆదిమూలం వెల్లడించారు.

# ప్రకృతి వ్యవసాయ కూరగాయలు అమ్మకం.



నాగలాపురం - స్వర్ణ సాగరం , ఫిబ్రవరి 11:

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో రైతు సాధికార సంస్థ ప్రోత్సాహంతో మహిళా సంఘాల భాగస్వామ్యంతో మండలంలోని వివిధ గ్రామాలలో పండించిన ప్రకృతి వ్యవసాయ కూరగాయలడు మహిళ సంఘాల కార్యకర్తలు ప్రజలకు విక్రయించారు.ఈ కార్యక్రమంలో యం.టి.ప్రభాకర్, మహేశ్వరి,కుమార్,ఐసిఆర్పిలు అనుసియా,భువనేశ్వరి, స్వప్న, అముదా,సరదా,కౌసల్య,సింధుజ, శైలజమ్మ,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# భూపతిశ్వర ఆలయ ప్రాంగణంలో పిచ్చి మొక్కలు తొలగింపు



స్వర్ణ సాగరం సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు పట్టణం మఠం వద్ద శ్రీభూపతిశ్వర ఆలయ ప్రాంగణంలో విస్తారంగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు.పిచ్చి మొక్కలతో ఆలయ ప్రాంగణం నిండిపోవడంతో కొందరు ముదిరాజ్ కులస్తులు సమాచారాన్ని మండల ముదిరాజ్ సేవా సంఘం అధ్యక్షుడు మురళి( చికెన్ చిన్న) దృష్టికి తీసుకెళ్లారు.దీంతో చికెన్ చిన్న వెంటనే స్పందించి మంగళవారం తమ సొంత నిధులతో జెసిబి వాహనం ద్వారా ఆలయ ప్రాంగణంలోని పిచ్చి మొక్కలను తొలగించడంతో శ్రీభూపతేశ్వర ఆలయ ప్రాంగణం పూర్తిగా పరిశుభ్రత నెలకొంది.ముదిరాజ్ సేవా సంఘం అధ్యక్షులుగా మురళి బాధ్యతలు స్వీకరించిన తర్వాత అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగానే విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ,ఉచిత కంటి వైద్య శిబిరాలు, ఆలయ ప్రాంగణాల్లో పిచ్చి మొక్కలు తొలగింపు వాటి పనులు చేపట్టి సేవా నిరతి చాటడం పట్ల స్థానిక ముదిరాజ్ సేవా సంఘం సభ్యులు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వం బలవంతపు భూసేకరణను అరికట్టాలి.

స్వర్ణ సాగరం సత్యవేడు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు. 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలి ప్రభుత్వం మెరుగైన ప్యాకేజీలు ఇచ్చి రైతులను వ్యవసాయ కూలీలను ఆదుకోవాలి శ్రీ సిటీ పేరు చెప్పుకుంటూ దాడికి పాల్పడుతున్న ఆకతాయిలను వెంటనే అరెస్ట్ చేయాలి.ప్రభుత్వం సత్యవేడు మండలం ఇరుగుళం కొల్లడం పెద్దిటిపాకం గ్రామ ప్రాంతాలలో బలవంతపు భూసేకరణ ఆపి 2013 భూ సేకరణ చట్ట ప్రకారం భూ సేకరణ చేసి రైతులను వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. తిరుపతి జిల్లా సత్యవేడు శ్రీ సిటీ ఎస్ ఇ జెడ్ పరిధిలో దాదాపు 144 ఎకరాలు పరిశ్రమల కోసమని భూమిని సేకరిస్తున్న నేపథ్యంలో మంగళవారం నాడు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ఇరుకులం కొల్లడం పెద్దిటిపాకం గ్రామాలలో రైతు సంఘ నాయకులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీ వెంకటేశ్వర్లు పర్యటించి రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మీడియా సమావేశంలో వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సత్యవేడు ఎస్ఇ జెడ్ పరిధిలో ఇరుగుళం కొల్లడం పెద్దేటిపాకం గ్రామాలలో దాదాపు 144 ఏకర్లు పరిశ్రమల కోసమని భూ సేకరణ చేస్తున్నట్లు నోటీసులు ఇచ్చి నెల రోజులు గడుస్తున్నప్పటికీ. ఈ గ్రామాలలో భూములు తీసుకుంటామని ప్రభుత్వం గ్రామ సభలు పెట్టడం గాని వారికి పరిహారం ఇంతిస్తామని చెప్పడం గాని ఏమీ చేయకుండా ఆంగ్ల పత్రికలలో న్యూస్ ఇచ్చి ఈరోజు ఆ భూములను బలవంతంగా లాక్కోవడానికి పూనుకోవడాన్ని ఖండించారు.ఈరోజు ఈ గ్రామాలలో బలవంతపు భూసేకరణను అరికట్టాలని ఒకవేళ భూములను తీసుకుంటే 2013 భూ సేకరణ చట్ట ప్రకారం ఆ భూములను తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘ నాయకులు ఆ గ్రామాలలో పర్యటిస్తున్న నేపథ్యంలో శ్రీ సిటీకి పేరు చెప్పుకుంటూ సుమారు 55 మంది ఆకతాయిలు మా వద్దకు వచ్చి గ్రామాలలోని ప్రజల దగ్గర కలవకుండా భయభ్రాంతులకు సృష్టించి దాడికి పూనుకోవడం పట్ల మండిపడ్డారు. ఈ దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయాలని ఉభయ సంఘాల తరఫున డిమాండ్ చేశారు.ఈ ప్రాంతంలో తరతరాలుగా నివసిస్తున్న దళితులు బీసీలకు ఎకరా అర ఎకరాకు మించి ఎవరికి భూములు లేదని వ్యాఖ్యానించారు. ఈ భూమి మీద ఆధారపడి వ్యవసాయం చేసుకుంటూ గొర్రెల మేపుకుంటూ జీవనాధారం సాగిస్తున్నటువంటి విలువైనటువంటి భూమిని పావులో పాతికిచ్చి లాక్కునే ప్రయత్నం చేయడంపై ప్రతిఘటించారు.ఈ పరిధిలోని గ్రామాలలో కొందరు పెత్తందారులు రౌడీల్ని గూండాల్ని పెంచి పోషిస్తూ ఎవరు తిరగబడకుండా ప్రశ్నించకుండా అనగ తొక్కుతూ దాడులు చేస్తూ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నా పోలీస్ అధికారులు మిన్నంటకుండా ఉండటం చాలా దుర్మార్గమని తెలిపారు. ఇక్కడే డిఎస్పి కార్యాలయం ఉన్న మేము పర్యటిస్తున్న విషయం ముందస్తుగా తెలిపిన ప్పటికీ ఎలాంటి భద్రత కల్పించకపోవడం పట్ల అసహనం వ్యక్తపరిచారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ మూడు గ్రామాల పరిధిలో సుమారు 300 కుటుంబాలు సర్వం కోల్పోయారని భూములు కోల్పోతున్న రైతులే కాకుండా దాని మీద ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ, వ్యవసాయ పనులు లేక జీవనాన్ని కొనసాగించడం ఇబ్బం దికరంగా తయారయిందని ఆవేదన వ్యక్తపరిచారు. వ్యవసాయ కార్మిక సంఘం పరిశ్రమల నెలకల్పనకు అభివృద్ధికి వ్యతిరేకం కాదని రైతులకు వ్యవసాయ కూలీలకు మెరుగైన ప్యాకేజీలు అందించి వారి అభివృద్ధిని బలోపేతం చేయడమే ప్రధాన ఉద్దేశమని చెప్పుకొచ్చారు.ఇప్పటికన్నా ప్రభుత్వం స్పందించి దౌర్జన్యానికి పాల్పడుతున్న ఆకతాయిలపై చర్యలు తీసుకొని బలవంతపు భూ సేకరణ ఆపి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూ సేకరణ చేసి ఈ మూడు గ్రామాల రైతులను వ్యవసాయ కూలీలను మెరుగైన ప్యాకేజీ ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా రైతు సంఘ అధ్యక్షులు దాసరి జనార్ధన్, తిరుపతి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు మెలుగు రమేష్, సత్యవేడు మండల రైతు సంఘ నాయకులు మునస్వామి వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

# శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో ఘనంగా స్పోర్ట్స్ డే




వి.కోటస్వర్ణ సాగరం ఫిబ్రవరి 11

చిత్తూరు జిల్లా వి.కోటమండల పట్టణం చౌడేపల్లి రోడ్డులో గల విజయవాడ వారి శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో జరిగిన స్పోర్ట్స్ డే వేడుకలు అంబరాన్నంటాయి. మంగళవారం ఉదయం పాఠశాల ఆవరణలో జరిగిన పలు ఆటల పోటీల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ భానుకిరణ్ రెడ్డి, ముఖ్య అతిథి డా.ప్రవీణ్ ల చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఏ జీ ఎం సురేష్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు శారీరక ఆరోగ్యం కోసం ఆటలు అవసరమన్నారు. ఆర్ ఐ చక్రధర్ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఒత్తిడిని జయించాలంటే మానసిక ఉల్లాసంతో కూడిన పరిక్రియలు కూడా అత్యవసరమని సూచించారు. డా. ప్రవీణ్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వయసుతో సంబంధం లేకుండా వస్తున్న గుండెపోట్లు, ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం, పోషకాలతో కూడిన సంతులిత ఆహారం అత్యవసరమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ వెంకటేష్ , ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# రాగూర్... సీన్... రిపీట్

## -శవానికి ట్రీట్మెంట్ -హెల్త్ మినిస్టర్ సీరియస్

తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి ఫిబ్రవరి 11 :



హైదరాబాద్ మియాపూర్ సిద్ధార్థ హస్పటల్ రెండు రోజుల పాటు శవానికి ట్రీట్మెంట్ చేసి, ఠాగూర్ సినిమా ను మళ్ళీ రిపీట్ చేశారు. ఈ ఘటనపై హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజులు శవానికి ట్రీట్ మెంట్ చేయడంపై విచారణకు ఆదేశించారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చూడాలంటూ అధికారులను ఆదేశించారు. మినిస్టర్ ఆదేశాలలో ఫిబ్రవరి 10న ఆరోగ్యశాఖ అధికారులు మియాపూర్ లోని సిద్దార్థ్ హాస్పిటల్ కు వచ్చారు. హాస్పిటల్ లో తనిఖీలు చేశారు. అయితే సిద్దార్థ్ హాస్పిటల్ సెక్యూరిటీ సిబ్బంది మీడియాను లోపలికి అనుమతించలేదు. కడప జిల్లాకు చెందిన సుహాసిని(26) కండ్లు తిరిగి పడిపోవడంతో నెల రోజుల క్రితం సిద్దార్థ్ హాస్పిటల్ కు తీసుకొచ్చారు. అయితే చికిత్స పేరుతో లక్షలు వసూలు చేశారని, ఇంకా డబ్బులు కట్టలేని పరిస్థితి రావడంతో నిమ్స్ కు తీసుకెళ్లాలని చెప్పారని మహిళ కుటుంబ సభ్యులు చెప్పారు. నిమ్స్ కు తరలించగా సుహాసిని అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు చెప్పారని పేర్కొన్నారు. దీంతో శనివారం సుహాసిని కుటుంబ సభ్యులు సిద్దార్థ్ న్యూరో హాస్పిటల్ ముందు ఆందోళన చేశారు. రెండు, మూడు రోజుల క్రితమే చనిపోయినా తమకు సమాచారం ఇవ్వకుండా ట్రీట్మెంట్ పేరుతో డ్రామాలాడారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# రాష్ట్ర పర్యాటక రంగానికి మహర్దశ

**త్వరలోనే రాష్ట్రంలో పట్టాలెక్కనున్న మరిన్ని పర్యాటక ప్రాజెక్టులు**

**కేంద్ర పర్యాటక శాఖకు సమర్పించిన వివిధ ప్రాజెక్టుల డీపీఆర్ లను త్వరితగతిన ఆమోదించాలన్న మంత్రి కందుల దుర్గేష్ అభ్యర్థనకు సానుకూలంగా స్పందించిన కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్**

**కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట**


**కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రసాద్, స్వదేశీ దర్శన్ 2.0, శాస్కి స్కీమ్ ల సహకారంతో రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి జరుగుతుందని మంత్రి దుర్గేష్ వెల్లడి**

**త్వరలోనే నాగార్జున సాగర్, అహోబిలం, సూర్యలంకలో అభివృద్ధి పనులు షురూ**

**అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులతో స్థానిక ప్రాంతాలు కొత్త రూపు సంతరించుకుంటాయన్న మంత్రి దుర్గేష్**

**రాష్ట్ర పర్యాటకాభివృద్ధి కోసం కేంద్రం అందిస్తున్న సాయం పట్ల కృతజ్ఞతలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్**

విజయవాడ, 11 ఫిబ్రవరి



రాష్ట్ర పర్యాటకాభివృద్ధి కోసం కేంద్ర పర్యాటక శాఖకు సమర్పించిన వివిధ ప్రాజెక్టుల డీపీఆర్ లను త్వరితగతిన ఆమోదించాలన్న మంత్రి కందుల దుర్గేష్ అభ్యర్థనకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సానుకూలంగా స్పందించారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలోని తన పేషీలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తో మంత్రి కందుల దుర్గేష్, టూరిజం శాఖ ఎండీ ఆమ్రపాలి కాటవీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. స్వదేశీ దర్శన్ క్రింద అభివృద్ధి చేయదలచిన నాగార్జున సాగర్, అహోబిలం, సూర్యలంక ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్ లను త్వరితగతిన ఆమోదించమన్న మంత్రి దుర్గేష్ అభ్యర్థనకు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సానుకూలంగా స్పందించి మరో వారం పది రోజుల్లో సంబంధిత ప్రక్రియ చేపడతామన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తరపున వివిధ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినందుకు కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖకు మంత్రి కందుల దుర్గేష్ కృతజ్ఞతలు తెలిపారు. పర్యాటక మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని కేంద్రమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రసాద్, స్వదేశీ దర్శన్ 2.0, శాస్కి స్కీమ్ ల సహకారంతో రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి జరుగుతుందని మంత్రి కందుల దుర్గేష్ కేంద్రమంత్రికి వెల్లడించారు. ప్రధానంగా విశాఖపట్టణం జిల్లా సింహాచలం ఆలయ అభివృద్ధి పనులు 60 శాతం పూర్తయ్యాయని, కాకినాడ జిల్లా అన్నవరం దేవాలయ అభివృద్ధికి టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా కొన్నాళ్లు పనులు నిలిచిపోనున్నాయని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వివరించారు. స్వదేశ్ దర్శన్ 2.0 క్రింద బొర్రా గుహలు- లంబసింగి ప్రాజెక్టులకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికే బిడ్ వేశామన్నారు. శాస్కి స్కీమ్ క్రింద చేపడుతోన్న గండికోట ఫోర్ట్ కు సంబంధించిన టెండర్లు ఇప్పటికే స్వీకరించామన్నారు. పర్యాటకులకు సాహసోపేతమైన అనుభవాలను కల్పించేందుకు సర్వత్రా సిద్ధమవుతోందన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టు అభివృద్ధి ప్రక్రియ ప్రస్తుతం టెండర్ దశలో ఉందని త్వరలోనే పట్టాలెక్కుతుందని వెల్లడించారు. అందులో భాగంగా పుష్కర్ ఘాట్, హేవలాక్ వంతెనల ఆధునికీకరణ చేపట్టనున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి పంపించిన వివిధ పర్యాటక ప్రాజెక్టులకు ఆమోదం కోరిన మంత్రి దుర్గేష్

ప్రసాద్ స్కీం క్రింద సింహాచలం ఆలయ అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని తెలుపుతూ ఇప్పటికే మంజూరైన రూ. 54.04 కోట్ల నిధుల్లో తొలి విడతగా రూ.13.69 కోట్లు వినియోగించామని, మిగిలిన 2,3వ విడత నిధులు త్వరతగతిన మంజూరు చేస్తే మరో 5 నెలల్లో పనులు పూర్తవుతాయని కేంద్ర మంత్రికి మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. గతేడాది 19 సెప్టెంబర్ న నెల్లూరు జిల్లాలోని వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి సంబంధించిన ప్రతిపాదనలు పంపించామని వాటిని కూడా పరిశీలించి ఆమోదించాలని మంత్రి దుర్గేష్ కోరారు. అదే విధంగా మంగళగిరి, అరసవెల్లి దేవాలయాల ప్రతిపాదలను కూడా వీలైనంత త్వరగా ఆమోదిస్తే రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి పరుగులు పెట్టిస్తామని ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్ర టూరిజం అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని అమలు చేస్తున్నామని, రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందితే పర్యాటక ప్రాంతాలు నూతన శోభను సంతరించుకొంటాయన్నారు. తద్వారా పర్యాటకుడికి ఆహ్లాదం, యువతకు ఉపాధి, ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతాయని ఈ సందర్భంగా టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట అన్నారు.

ప్రకాశం
ఒంగోలు గుంటూరు శ్రీసత్యసాయి
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9966555303

# ఆధార్ కార్డు తరహాలో రైతులకు గుర్తింపు కార్డులు

**విలేజ్ సిరికల్చర్ అసిస్టెంట్ ఈ నరసింహమూర్తి**

**గుడిబండ , స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 11:**



వ్యవసాయ రంగాన్ని ఆధునీకరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందించనుంది. కావున పొలము ఉన్న ప్రతి రైతు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలు రాయితీలు పొందాలంటే ఈ 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) తప్పనిసరిగా నమోదు చేపించుకోవలెను. రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం అని అన్నారు. రైతు గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియలో ముఖ్యాంశాలును వివరించినారు. రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య అని అన్నారు. ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది అని అన్నారు. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమి గల రైతులు గుర్తిం చడంలో తోడ్పడి వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పం టల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది అని అన్నారు. ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుంది అని అన్నారు. 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) పూర్తి చేసుకున్న రైతులకు దిగువ తెలిపిన ప్రభుత్వ పథకాలు వర్తించును.1.పీఎం కిసాన్ చెల్లింపులు 2.అన్నదాత సుఖీభవ 3.పంటల భీమా 4.పంట రుణా లపై వడ్డీ రాయితీ 5.రా యితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, 6.రాయితీ పై సూక్ష్మ పోషకాలు, 7.సూక్ష్మసేద్యం పై రాయితీ, 8.పంట రుణాలు 9.పెట్టుబడి సాయం తదితర పథకాలలో నేరుగా లబ్ది పొందే అవకాశం కలుగుతుంది అని అన్నారు. అంతేగాక సత్వర పరిహారం అందుటకు ఉపయోగపడుతుంది అని అన్నారు. నీటిపారుదల, తెగుళ్ళ నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడానికి తోడ్పడుతుంది అన్నారు. గ్రామ సచివాలయంలో ఉన్న డిజిటల్ అసిస్టెంట్ ,వెల్ఫేర్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్ , గ్రామ రెవిన్యూ అధికారి మొదలగు సిబ్బందిని సంప్రదించి, రైతు గుర్తింపు సంఖ్యను (11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య) పొందవచ్చు అని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో భూమి గల ప్రతి రైతుకు, మున్ముందు కౌలు రైతులకు, భూమి లేని వ్యవసాయ కూలీలు, ఇతర వ్యవసాయ ఆధారిత వృత్తులలో ఉన్న వారికి ఇది వర్తిస్తుంది అని అన్నారు. నమోదు విధానం: రైతులు దిగువ తెలిపిన పత్రాలను తీసుకుని రావాలని

1.ఆధార్ నెంబర్

2.ఆధార్ అనుసంధారిక ఫోన్

3.భూమి రికార్డులు వివరములు (పట్టాదారు పాస్ బుక్ /1బి అడంగల్ )

పూర్తి వివరములకు మోరుబాగల్ రైతు సేవా కేంద్రంలో సంప్రదించవలసిందిగా తెలిపినారు

# ఘనంగా జరిగిన స్వామివారి చక్రస్నానం వేడుకలు

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 11:**



ధర్మవరం పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 7వ తేదీ నుండి 12వ తేదీ వరకు అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆలయ అభివృద్ధి కమిటీ, ప్రధాన అర్చకులు తిరుమల తిరుపతి సుదర్శన చార్యులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 5 వ రోజు విశ్వ కేశన ఆరాధన, యాగశాల ప్రవేశము, ద్వారా తోరణ, ధ్వజకుంబ పూజ, నిత్య, శాంతి, మూలమూర్తి గాయత్రి హెూమాలు, పూర్ణాహుతి కార్యక్రమాలను అర్చకులు సుదర్శన చార్యులు వారి శిష్య బృందం నిర్వహించారు. అనంతరం స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించిన తర్వాత ప్రత్యేక పల్లకిలో పట్టణ పురవీధులలో ఉదయం సూర్యప్రభవాహనము, సాయంత్రం అశ్వవాహనంలో ఊరేగింపు నిర్వహించారు. సూర్యప్రభవాహన దాతలుగా జగ్గా చంద్రకళ, జగ్గా సాయి శివరాం, జగ్గా మౌనిక, అశ్వవాహన దాతలుగా మంచు కండి మంజువాని కీర్తిశేషులు గాదంశెట్టి ప్రకాష్ గుప్తా నిర్వహించారు. ఉభయ సేవాకర్త దాతలకు వారి పేరిటన ప్రత్యేక పూజలను నిర్వహించి ఘనంగా కమిటీ వారు సన్మానించారు. వాహన దర్శన కార్యక్రమాలకు ముందు స్వామివారి చక్రస్నానం వేడుకలు అత్యంత వైభవంగా అర్చకులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ చక్రస్నాన వేడుకలు అందర్నీ ముగ్ధుల్ని చేశాయి. అర్చకులు మాట్లాడుతూ ఈ అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 12వ తేదీతో ముగుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపతి సచ్చిదానంద దత్త జాన బోధ సభ ట్రస్టు కమిటీ సభ్యులు మేటికల కుళ్లాయప్ప, దత్త శివ, బేల్లే నాగప్ప, సాగా సురేష్, శంకర సంజీవులు, రంగా, శీన, గుద్దటి రామాంజనేయులు, ఎస్బిహెచ్ ఎస్ వాలంటీర్లు, మహిళా మండలి, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ గార్మెంట్స్ ఫ్యాక్టరీని పరిశీలించిన ఎం.ఎస్.రాజు, తిప్పేస్వామి

**మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 11**



మడకశిర మున్సిపాలిటీ పరిధిలోని, చీపులేటి ప్రాంతంలో ఉన్నటువంటి ఇండియన్ గార్మెంట్స్ ఫ్యాక్టరీని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పరిశీలి ంచారు. ఇండియన్ గార్మెంట్స్ ఫ్యాక్టరీలో బట్టల తయారు అయ్యే విధానాన్ని యజమానులను అడిగి తెలుసుకున్నారు. అక్కడ పనిచేసే స్టాఫ్, నిర్వాహకులు, డిజైనర్లతో ఎమ్మెల్యే ఎం. ఎస్.రాజు, తిప్పేస్వామి ముచ్చటించి డిజైన్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ° మడకశిర నియోజకవర్గంలోని 5 మండలాల కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వన్ టౌన్ ఎస్ఐగా కేతన్న బాధ్యతల స్వీకరణ

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 11:**



ధర్మవరం పట్టణములోని వన్ టౌన్ లో ఏ ఎస్ ఐ గా విధులు నిర్వర్తిస్తున్న కేతన్నకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అదే వన్టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పదోన్నతి కల్పించారు. ఈ సందర్భంగా కేతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. తదుపరి కేతన డిఎస్పి హేమంత్ కుమార్ ను, వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం కేతన్న మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి వ్యక్తికి చట్ట ప్రకారం న్యాయం చేకూర్చగలని తెలిపారు. అనంతరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది కేతన్నకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వినుకొండ పట్టణంలో ఈద్గా అభివృద్ధికి చర్యలు చీఫ్ విప్ జీవీ



ఈద్గాను అభివృద్ధి చేయాలని చీఫ్ విప్ జీవీకి ముస్లిం మత పెద్దల వినతి

**వినుకొండ, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 11:**

స్థానిక ముస్లిం మైనార్టీ ప్రతినిధుల వినతి మేరకు పట్టణంలో ఈద్గా అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామని వినుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ చీఫ్ విప్, జీవీ ఆంజనేయులు అన్నారు. ఎన్నికలకు ముందే హామీ ఇచ్చిన మేరకు పెండింగ్లో ఉన్న అంశాలన్నీ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని తెలిపారు. వినుకొండ పట్టణంలో తిమ్మాయపాలెం రోడ్డులోని నమాజ్ కుంట వద్ద ఉన్న ఈద్గా అభివృద్ధికి సంబంధించి స్థానిక పట్టణ మత పెద్దలు, మర్కస్ మజిద్ ఏ అబూబకర్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులను కలసి వినతిపత్రం అందించారు. పెరుగుతున్న జనాభా కు అనుగుణంగా ఈద్గా స్థలం సరిపోవడం లేదని, విస్తరణ పనులు చేపట్టాల్సి ఉందన్నారు. ఆ పనులు ఇప్పటికే ప్రారంభించామని, అలానే సదరు ఈద్గా సరిహద్దుల్లో ఆక్రమణలకు అవకాశం లేకుండా ప్రహరీగోడ నిర్మాణం, నమాజ్కు అనువుగా మట్టితో లెవెలింగ్ చేయాల్సి ఉందని తెలిపాకు. ఆ విషయంలో వినుకొండ మునిసిపాలిటీ ద్వారా పనులు చేయించాలని చీఫ్విప్ను కోరారు. వారి వినతిపై సానుకూలంగా స్పందించిన చీఫ్విప్ జీవీ అధికారులతో మాట్లాడి పనులు చేయిస్తామని భరోసా ఇచ్చారు.

# రైతులకు ప్రభుత్వ పథకాల గురించి వివరించిన వ్యవసాయ అధికారి

**కురిచేడు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 11:**



బోధనంపాడు మరియు పొట్లపాడు రైతు సేవా కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం ను మండల వ్యవసాయాధికారి, పి. మధు బాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మండలంలోని రైతు సోదరులనుద్దేశించి మండల వ్యవసాయ అధికారి, పి.మధు బాబు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య గురించి పలు విషయాలను వివరించారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందించనుంది. కావున పొలము ఉన్న ప్రతి రైతు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలు రాయితీలు పొందాలంటే ఈ 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) తప్పనిసరిగా నమోదు చేపించుకోవలెను. రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం అని అన్నారు. రైతు గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియలో ముఖ్యాంశాలును వివరించినారు.రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య అని అన్నారు. ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది అని అన్నారు. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది అని అన్నారు. ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుంది అని అన్నారు. 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) పూర్తి చేసుకున్న రైతులకు దిగువ తెలిపిన ప్రభుత్వ పథకాలు వర్తించును.1.పీఎం కిసాన్ చెల్లింపులు 2.అన్నదాత సుఖీభవ 3.పంటల భీమా 4.పంట రుణాలపై వడ్డీ రాయితీ 5.రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, 6.రాయితీ పై సూక్ష్మ పోషకాలు, 7.సూక్ష్మసేద్యం పై రాయితీ, 8.పంట రుణాలు 9.పెట్టుబడి సాయం తదితర పథకాలలో నేరుగా లబ్ది పొందే అవకాశం కలుగుతుంది అని అన్నారు. అంతేగాక సత్వర పరిహారం అందుటకు ఉపయోగపడుతుంది అని అన్నారు. నీటిపారుదల, తెగుళ్ళ నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడానికి తోడ్పడుతుంది అన్నారు. గ్రామ సచివాలయంలో ఉన్న డిజిటల్ అసిస్టెంట్ ,వెల్ఫేర్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్ , గ్రామ రెవిన్యూ అధికారి మొదలగు సిబ్బందిని సంప్రదించి, రైతు గుర్తింపు సంఖ్యను (11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య) పొందవచ్చు అని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో భూమి గల ప్రతి రైతుకు, మున్ముందు కౌలు రైతులకు, భూమి లేని వ్యవసాయ కూలీలు, ఇతర వ్యవసాయ ఆధారిత వృత్తులలో ఉన్న వారికి ఇది వర్తిస్తుంది అని అన్నారు. నమోదు విధానం: రైతులు దిగువ తెలిపిన పత్రాలను తీసుకుని గ్రామంలో రైతు సేవా సిబ్బందిని కలిసి రైతు గుర్తింపు సంఖ్య (11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య) పొందే ప్రక్రియను పూర్తి చేసుకోవలసిందిగా మనవి చేస్తున్నాము అని అన్నారు.

1.ఆధార్ నెంబర్

2.ఆధార్ అనుసంధారిక ఫోన్

3.భూమి రికార్డులు వివరములు (పట్టాదారు పాస్ బుక్ /1బి అడంగల్ )

పూర్తి వివరములకు రైతు సేవా కేంద్రంలో ఉన్న గ్రామ సహాయకులను సంప్రదించవలసిందిగా తెలిపినారు.

ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాధ్యత గల ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు...



ఆటోలో ప్రయాణించే విద్యార్థులను తన కారులో ఇళ్లకు చేర్చిన మడకశిర ఎమ్మెల్యే

**మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 11**

మడకశిర పట్టణం సమీపంలో ఓ ఆటోలో పరిమితికి మించి కాలేజీ విద్యార్థులు వెళ్ళడాన్ని గమనించిన మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు చలించిపోయారు. భావి భారత పౌరులు ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణం చేయడం మంచిది కాదని విద్యార్థులకు తెలిపారు. ఆటో డ్రైవర్ కు కూడా విద్యార్థులను తీసుకెళ్ళేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పారు. ప్రాణాలు చాలా విలువైనవని, అజాగ్రత్తతో వ్యవహరించడం తప్పు అని తెలియజేశారు. విద్యార్థులను తన వాహన శ్రేణిలోని కారులో తమ ఇళ్లకు తీసుకెళ్లి దించి మానవత్వాన్ని, నియోజకవర్గ ప్రజలపట్ల తనకున్న బాధ్యతను చాటుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ బిడ్డల ప్రయాణం ప్రమాదకర స్థితిలో లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తమను కారులో ఇళ్లకు తీసుకెళ్లడం పట్ల విద్యార్థులు, తమ తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# మేదర, కుమ్మరి, శాలివాహన కమ్యూనిటీకి బ్యాంకు లోన్స్ కు ఆన్లైన్ లో దరఖాస్తు స్వీకరణ

**ఎంపీడీవో ఎం.రంగసుబ్బరాయుడు**

**సి.యస్.పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 11.**

సిఎస్పురం మండలంలో స్వయం ఉపాధి పొందుటకు ఆర్థికంగా వెనుకబడిన పేదరిక నిర్మూలన కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బీసీ లోన్ల కి సంబంధించి మేదర, కుమ్మరి, శాలివాహన కమ్యూనిటీ వారికి బ్యాంకులలో 50శాతం రాయితీ రుణాలు మంజూరు కొరకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఆన్లైన్ బెనిఫిషియర్ మానిటరింగ్ సిస్టము వెబ్సైట్ (ఓబీఎంఎంఎస్) ద్వారా దరఖాస్తు చేసుకొనుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని ఎంపీడీవో ఎం.రంగ సుబ్బరాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన లబ్ధిదారులు వారి సమీప బ్యాంకు పరిధికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తీసుకొని ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు.

# పల్లెపండుగతో పరుగులు పెడుతున్న అభివృద్ధి.

**వరదయ్యపాలెం, స్వర్ణ సాగరం పిబ్రవరి11**



వరదయ్యపాలెంమండలం కు పల్లె పండుగ ద్వారా మరో 44 లక్షలు కేటాయించిన ఎన్డిఏ కూటమి ప్రభుత్వంకు, వరదయ్యపాలెం మాజీ ఎంపీపీ,ఉమ్మడి చిత్తూరు జిల్లాటీడీపీ మాజీ కార్యదర్శి బొందు భారతి కృతజ్ఞతలు తెలిపారు.పల్లె పండుగ..జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 1.82 కోట్లు ఇప్పటికే కేటాయి ంచడం జరిగిందని ఆమె అన్నారు.వరదయ్యపాలెం మండలంలోని మరికొంత అభివృద్ధి అవసరాలు దృష్ట్యా,కూటమి నాయకులు విజ్ఞప్తి మేరకు,మరో10 పనులకు 44 లక్షలు రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు.అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోదీ,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిలకు, బొందు భారతి ధన్యవాదములు తెలిపారు.

# ఓణిల బహుకరణ వేడుకలలో పాల్గొన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 11:**



దర్శి పట్టణం, పొదిలి రోడ్ లోని పిజియన్ కాంప్లెక్స్ నందు ప్రముఖ టైలర్ అశోక్ మనుమరాలు మరియు ఎన్సిసి డిస్టిక్ జూనియర్ అసిస్టెంట్ పవని కిరణ్ జానకి ల కుమార్తె పావని అమృత ఓణిల బహుకరణ వేడుకలో దర్శి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమం లో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి మండల మాజీ ఎంపీపీ పూసల సంజీవయ్య, మహిళ నాయకురాలు ఎం. శోభారాణి, తెలుగు యువత గుర్రం బాలకృష్ణ, దర్శి పట్టణ అధ్యక్షులు వాసు, జూపల్లి కోటేశ్వరరావు, తూర్పు వీరాయపాలెం కు చెందిన టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలోని వారికి అండగా మానవత సేవా సంస్థ



సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 11.

సిఎస్పురం మండలం రామాపురం గ్రామం నకు చెందిన భూసిరాజు వంశీ 20 సంవత్సరాల వయసు గల వ్యక్తికి యాక్సిడెంట్ అయ్యి హర్షిత హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా డాక్టర్లు ఓ పాజిటివ్ బ్లడ్ అవసరమని తెలిపారు. వెంటనే వంశీ కుటుంబసభ్యులు మానవతా సంస్థకు తెలియజేయగా గార్లపేట హైస్కూల్లో పనిచేస్తున్న మాథ్స్ టీచర్ శ్రీరామ్ మురళి తను వెంటనే బ్లడ్ ఇవ్వడం జరిగింది. టీచర్ ఇప్పటికి ఆపదలో ఉన్నవారిని 26 సార్లు బ్లడ్ డొనేషన్ ఇచ్చారు. ప్రతి ఒక్క యువత ఇలాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని ఆపదలో ఉన్నవారికి బ్లడ్ డొనేషన్ తో ఆదుకోవాలని మానవత సేవా సంస్థ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో బచ్చు వెంగయ్య గుప్తా, వై.హరిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా మానవతా సేవ సంస్థ చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాసులు, డైరెక్టర్ డాక్టర్ ఆర్ యం పి శేఖర్, ప్రెసిడెంట్ తాని గుండాల శ్రీనివాస్ రెడ్డిలు బ్లడ్ డొనేషన్ చేసిన విజేత డైరెక్టర్ అరుణోదర్ శ్రీరాం మురళిని ఎంతో ఉత్సాహంగా పాల్గొంటూ ఆపదలో ఉన్న వ్యక్తిని ఆదుకోవడం ఎంతో అభినందనీయమన చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాసులు, డైరెక్టర్ డాక్టర్ ఆర్ఎంపి శేఖర్, ప్రెసిడెంట్ తాని గుండాల శ్రీనివాస్ రెడ్డి లు విజేత డైరెక్టర్ అరుణోదర్ శ్రీరామ్ మురళికి అభినందనలు తెలియజేశారు.

# రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుంది




ఆర్టీసీ డిఎం సత్యనారాయణ, జిల్లా రెడ్ క్రాస్ ఉపాధ్యక్షుడు పోలా ప్రభాకర్


ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 11:

ధర్మవరం, రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుందని ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ, జిల్లా రెడ్క్రాస్ ఉపాధ్యక్షులు పోలా ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఆధ్వర్యంలో డిపో ఆవరణములో రక్తదాన శిబిరమును నిర్వహించారు. ఈ శిబిరానికి ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ, స్థానిక యువర్స్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ సహాయ సహకారాలతో సమన్వయంతో నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్లకు కన్ను అతి ముఖ్యమైన భాగము అని, ప్రయాణికులను సుఖవంతంగా చేర్చడానికి, కన్ను అతి ప్రధానమైనదని తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాల భాగంగా ఈ రక్తదాన శిబిరమును నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా డ్రైవర్లకు రక్తదానము పై అవగాహన కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి డ్రైవరు కంటి విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కూడా తెలపడం జరిగిందని తెలిపారు. తదుపరి శ్రీ సత్యసాయి జిల్లా రెడ్ క్రాస్ సంస్థ జిల్లా ఉపాధ్యక్షులు పోలా ప్రభాకర్, జిల్లా కార్యదర్శి విశ్వనాథ్, జిల్లా కోఆర్డినేటర్ రమేష్, రిటైర్డ్ కంటి వైద్యాధికారి డాక్టర్ నరసింహులు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సంస్థలు రక్త సేకరణ అనే కార్యక్రమం అతి ముఖ్యమైనదని, రక్తదానంపై తాము ఇప్పటికే పలుచోట్ల ప్రజలకు యువతి యువకులకు అవగాహన సదస్సును కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో 22 మంది ఆర్టీసీ సిబ్బంది రక్తదానం చేయడం నిజంగా గర్వించదగ్గ విషయమని తెలిపారు. ప్రతి శిబిరంలో రెడ్ క్రాస్ సంస్థతో పాటు స్థానికంగా ఉన్న యువర్స్ ఫౌండేషన్ వారితో కూడా సమన్వయంతో తాము సేవా కార్యక్రమాలను నిర్వహించడం పట్ల వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. కంటి పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను డాక్టర్. నరసింహులు వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్చార్జ్ శ్రీరాములు, గ్యారేజీ ఇంచార్జ్ సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

# రేగాటి పల్లెలో అక్రమంగా పట్టాలు పొందిన వారిపై చర్యలు గైకొనండి

జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 11:



ధర్మవరం మండల పరిధిలోని రేగాటి పల్లి గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో వైసిపి నాయకులు దౌర్జన్యంగా అక్రమంగా ఆన్లైన్లో పొందుపరిచి పట్టాలు పొందడం జరిగిందని, అటువంటి వారిపై చర్యలు గైకొనాలని కోరుతూ ఆర్డిఓ మహేష్ కు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి వినతి పత్రాన్ని వారు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాములో కేవలం రేగాటి పల్లె గ్రామమే కాకుండా నియోజకవర్గంలోని పలు గ్రామాలలో అక్రమాలకు, దౌర్జన్యాలకు, బెదిరింపులకు వైఎస్ఆర్సిపి నాయకులు తమ పలుకుబడి ఉపయోగించుకొని లబ్ధిదారులకు అన్యాయం చేయడం జరిగిందని ఆర్డిఓకు వివరించడం జరిగిందని తెలిపారు. కావున ఆక్రమణకు గురైన భూములపై విచారణ చేపట్టి ఆక్రమించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు గైకొనాలని వారు తెలిపారు. స్పందించిన ఆర్డిఓ మాట్లాడుతూ తాను తాసిల్దార్ ద్వారా విచారణ చేపట్టి న్యాయం చేకూర్చుతానని హామీ ఇవ్వడం జరిగింది.

# నేరాల కట్టడికి, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి





## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి ఎస్పీ ఏ ఆర్ దామోదర్

ఒంగోలు స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 11:

ఒంగోలు, కొత్తపట్నం సెంటర్ నందు గల పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంక్ ను జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. పోలీస్ పెట్రోల్ బంక్ చుట్టూ ప్రదేశాన్ని, బంక్ యొక్క నిర్వహణ సిబ్బంది పనితీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు తెలియచేసారు. పోలీస్ వాహనాలకు నిత్యం వినియోగించే డీజిల్, పెట్రోల్ నిర్వహణకు సంబంధించి అన్ని రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు. పెట్రోల్ బంక్ లో సి.సి.టి.వి కెమెరాలు సక్రమంగా పనిచేసేలా చేసుకోవాలన్నారు. ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. అనంతరం ఒంగోలు డీఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాలు, పాత పోలీస్ క్వార్టర్స్, పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్ర పరిరక్షణ, నేర నియంత్రణ, మహిళా సమస్యల పరిష్కారంకు ప్రాధాన్యత విధులు ఉండాలని, అట్రాసిటీ కేసుల దర్యాప్తు త్వరిత గతిన పూర్తి చేసి బాధితులకు సకాలంలో పరిహారం అందేందుకు ప్రతిపాదనలు పంపాలని, బాలికలు మహిళలు యువకులు మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అత్యధిక ప్రాధాన్యతతో వాటిని విచారించి, అదృశ్యమైన వారి జాడ తెలుసుకోవాలని ఆదేశించారు. సబ్ డివిజన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, చట్ట వ్యతిరేకమైన అసాంఘిక కార్యక్రమాలపై కఠినంగా వ్యవహరించాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు, చీమకుర్తి సిఐ సుబ్బారావు, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఆర్ఐ సీతారామిరెడ్డి సిబ్బంది ఉన్నారు.

# రైతులకు ఆధార్ తరహా యూనిక్ ఐడీలు

ప్రభుత్వ పథకాలు లబ్ది పొందాలంటే ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

మండల వ్యవసాయాధికారి బి. సంపత్ కుమార్

సి యస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 11.




భూమి ఉన్నటువంటి ప్రతి రైతు మీ సమీపంలోని రైతు సేవ కేంద్రం నందు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయధికారి బి. సంపత్ కుమార్ తెలిపారు. ఈరోజు సిఎస్పురం మండలంలోని శీలంవారిపల్లి నల్లమడుగుల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా గ్రామంలో సాగు చేసినటువంటి కంది జొన్న పంటలను పరిశీలించారు. కంది పంటలో మారుకా మచ్చల పురుగు మరియు కాయ ఈగ గుర్తించి నివారణలో లో తీసుకోవలిసిన సమగ్ర యాజమాన్యం పద్ధతులు గురించి వివరించండం జరిగింది. అనంతరం రైతుల తోటి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్ మాట్లాడుతూ భూమి ఉన్నటువంటి ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్టరీ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రీ అనేది భూమి కలిగిన ప్రతీ రైతుకు ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్య ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను, సులభతరం పారదర్శకంగా మరింత అందుబాటులోనికి తీసుకురావడం ఈ ప్రాజెక్ట యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్టరీ పోర్టల్ నందు రైతు వివరాలు నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడి 11అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య అని తెలిపారు. భూ ఆధారిత రైతు పథకాలైన పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, పంట రుణాలపై వడ్డీ రాయితీ, సబ్సిడీ పైన వ్యవసాయ పనిముట్లు తదితర పథకాలకు నేరుగా పొందే వీలు కలుగుతుందని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగితే సత్వర పరిహారం పొందాలన్నా కూడా తప్పనిసరిగా ఈ గుర్తింపు సంఖ్య ఉండాలని తెలిపారు అదేవిధంగా నీటిపారుదల, తెగుళ్ల నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడంలో కూడా తోడ్పడుతుందని తెలిపారు. కావున రైతులు ఆధార్ నెంబరు, ఆధారు నెంబర్ కు లింక్ అయినటువంటి ఫోను నెంబరు పట్టాదారు పాస్ పుస్తకం లేదా 1 బి తీసుకొని మీకు దగ్గరలో గల రైతు సేవా కేంద్రం దగ్గరకు వెళ్ళినట్లయితే ఫార్మర్ రిజిస్టరీ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పావలి. శ్రీనివాసులు, గ్రామ వ్యవసాయ సహాయకులు కె.విజయ్ భాస్కర్, వి.హరీష్ మరియు గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

# మినీ స్టేడియం పనులు త్వరలో ప్రారంభిస్తాం

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 11:



దర్శి పట్టణం, అద్దంకి రోడ్, ఎన్ ఎస్ పి కాలనీ ప్రాంగణం లోని ఫైర్ స్టేషన్ పక్కన గల మినీ స్టేడియం ప్రాంతాన్ని మంగళవారం సాయంత్రం దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. త్వరలో స్టేడియం పనులు ప్రారంభమయ్యేందుకు ఉన్న అడ్డంకులను తొలగించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్షించారు. గత తెలుగుదేశం పార్టీ హయాంలో మినీ స్టేడియానికి స్థలాన్ని కేటాయించినప్పటికీ వైసీపీ నిర్లక్ష్యంగా వదిలేసిందని, ఆ మినీ స్టేడీయాన్ని తిరిగి మన కూటమి ప్రభుత్వంలో పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డాక్టర్ లక్ష్మీ వివరించారు. నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరుకు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కోరడం జరిగిందని తెలిపారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపాలని అందుకు అవసరమైన బడ్జెట్ ని మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. హామీలో భాగంగా నేడు అధికారులు స్టేడియం ప్రాంతాన్ని పరిశీలించారు. జిల్లా క్రీడా అధికారులు మరియు రెవెన్యూ అధికారులతో కలిసి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ లు స్టేడియం ప్రాంతాన్ని పరిశీలించి గతంలో జరిగిన పనులు తిరిగి జరగాల్సిన పనులుకు అవసరమైన అంచనాలపై సమీక్షించారు. గతంలో రెండు కోట్ల రూపాయల అంచనాలతో పనులు ప్రారంభించగా పూర్తయిన పనులను వదిలేసి మిగిలిన పనులకు మరో రెండున్నర కోట్ల వరకు అవసరం అవుతాయని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు అంచనాలు వేసినట్లు డాక్టర్ లక్ష్మీ వివరించారు. స్టేడియం చుట్టూ ప్రహరీ గోడ కేటాయించిన స్థలాన్ని స్టేడియం కు ఉపయోగించుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డాక్టర్ లక్ష్మీ కోరారు. త్వరలో దర్శి ప్రజల ఆశలకు అనుగుణంగా క్రీడాకారులకు స్టేడియం అందుబాటులోకి వస్తుందని ఆమె ప్రకటించారు. కూటమి ప్రభుత్వంలో దర్శి పట్టణం, గ్రామాలలో అసంపూర్తిగా ఉన్న పనులను ఒక్కొక్కటి పూర్తి చేయడమే తన ధ్యేయమని ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ వివరించారు. ఇందులో భాగంగానే ఈ స్టేడియం పనులు త్వరలో పూర్తి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ప్రకాశం జిల్లా క్రీడాశాఖా అధికారులు డి ఎస్ డి ఓ రాజేశ్వరి, విజయవాడ నుండి ఎస్ ఏ పి డి ఈ శ్రీహరి, మేనేజర్ అనిల్, దర్శి మండల రెవిన్యూ డిటి మరియు సిబ్బంది, దర్శి మున్సిపల్ శాఖా అధికారులు, నియోజకవర్గం లోని వివిధ హెూదాల్లో ఉన్న టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# స్కానింగ్ సెంటర్ లపై తగు జాగ్రత్తలు, ఆకస్మిక తనిఖీలు ఉండాలి ఆర్డీవో మహేష్



ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 11:

ధర్మవరం పట్టణంలోని స్కానింగ్ సెంటర్ లపై తగు జాగ్రత్తలతో పాటు ఆకస్మిక తనిఖీలు చేస్తూ రోగులకు మరిన్ని సేవలు అందేలా చర్యలు చేపట్టాలని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆర్డిఓ కార్యాలయంలో పిసిపిఎన్ డిటి చట్టం అమలుపై డివిజనల్ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని స్కానింగ్ సెంటర్లు రిజిస్టర్ కావడం జరిగిందని వాటిపై ఎక్కడ ఫిర్యాదులు అందలేదని తెలిపారు. ప్రతి స్కాన్ సెంటర్ ను రెగ్యులర్గా అన్ని ప్రభుత్వ విభాగముల వారు తనిఖీలు తప్పనిసరిగా చేయాలని వారు తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు జరపరాదని, అందర్నీ కూడా తన ఆకస్మిక తనిఖీలో హెచ్చరించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా డేకాయ్ ఆపరేషన్ కూడా విధిగా జరపాలని తెలిపారు. చట్టముపై మహిళా సమైక్య సమావేశములలో ఉన్నత పాఠశాలలలో, జూనియర్, డిగ్రీ కళాశాలలో తప్పనిసరిగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. తదుపరి డిప్యూటీ డిఎంహెచ్వో సెల్వియా సాల్మన్ మాట్లాడుతూ ఆకస్మిక తనిఖీలు తప్పనిసరి అని, ప్రభుత్వ ఆదేశాలను తప్పక అమలు చేయాలని వారు తెలిపారు. తక్కువ వయసులోనే గర్భం దాల్చడం పై ఆందోళన కూడా తాము వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు. ఐసిడిఎస్, పోలీస్, వాలంటరీ సంస్థలతో కలిగి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో బాబా ఫక్రుద్దీన్, డాక్టర్లు వెంకటేశ్వర్లు, డాక్టర్ వైష్ణవి, డాక్టర్ సురేష్ నాయక్, రోటరీ క్లబ్ ప్రతినిధి నరేందర్ రెడ్డి, అన్నమయ్య సేవా మండలి సభ్యులు పోతిరెడ్డి, అయ్యప్ప సేవా సమితి సభ్యులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య వంతమైన పిల్లలకు నులిపురుగులు తప్పనిసరి

### కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 11:**

నులిపురుగుల మాత్రలు వేసుకుని రక్తహీనతకు దూరం కావాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా కనిగిరి పట్టణంలోని కాశిరెడ్డి కాలనీ హైస్కూల్లో ఆరోగ్య సిబ్బంది తో కలిసి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ విద్యార్థులకు స్వయంగా నులిపురుగుల మాత్రలు వేశారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ నులిపురుగులు ప్రమాదకరమని, వాటివల్ల రక్తహీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని నులిపురుగుల నియంత్రణ చాలా కీలకమైన అంశమన్నారు. ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సులోపు కలిగిన పిల్లలందరూ తప్పనిసరిగా



నులిపురుగు నివారణా మాత్రలు వేసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. రోడ్ల పక్కన ఫాస్ట్ ఫుడ్స్, అనారోగ్యమైన చిప్స్ ప్యాకెట్లు, తదితర పదార్థాలను తినకూడదన్నారు. ఐరన్ శాతం ఎక్కువగా ఉండే ఆకుకూరలు, వేరుసెనగ, నువ్వులు ఉండలు వంటి పదార్థాలను తీసుకోవాలన్నారు. ఆడపిల్లలు ఎక్కువగా రక్తహీనతతో బాధపడుతుంటారని, వీటికి ప్రధాన కారణం జీర్ణవ్యవస్థలో చేరిన నులిపురుగులు కారణమన్నారు. వాటిని అరికట్టేందుకు నులిపురుగుల మాత్రలను తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో చదువుకు ంటున్న పిల్లలందరూ నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకునేలా సంబంధిత శాఖల అధికారులు శ్రద్ధ తీసుకున్నారు. కనుక పిల్లలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్య వంతులుగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం హెల్త్ సెక్రటరీ కే లక్ష్మి హెడ్ మాస్టర్ నారాయణ రెడ్డి, శ్రీనివాసులు, అంగన్వాడీ కార్యకర్త దుర్గ ఆశా కార్య కర్త పద్మ, సాలమ్మా విద్యార్థులు పాల్గొన్నారు.

# డక్కుల లక్ష్మి ఆధ్వర్యంలో రాష్ట్ర దళిత ఎస్సీ ఎస్టీ బీసీ సంఘంలో చేరిన బోట్లగూడూరు పామూరు మండల కమిటీ సభ్యులు

**పామూరు స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 11:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుంటగాని, పేతురు సమక్షంలో ప్రకాశం జిల్లా మహిళా అధ్యక్షురాలు డక్కుల లక్ష్మి ఆధ్వర్యంలో నూతనంగా బొట్లగూడూరు డివిజన్ అధ్యక్షులుగా దేగల పెద్ద నారాయణ పామూరు యస్.సి సెల్ కమిటీ అధ్యక్షులుగా లేగల. నాగరాజు పామూరు మండల కమిటీ సభ్యులుగా కొలనీడి వెంకటేశ్వర్లు, బొగ్గవరపు మహేంద్ర, మాధవరావు, దేగల చిన్న నారాయణని నియమించడం జరిగినది. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు గుంటగాని పేతురు మాట్లాడుతూ ముందుగా సంఘంలో చేరిన మీ అందరికీ శుభాకాంక్షలు తెలియజేసారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలతో



ముందుకు నడిచి మన సంఘం మరింత అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలని సమాజంలో జరుగుతున్న దళితులపై దాడులను మరియు భూ అక్రమాలపై నిరంతరం పోరాటం చేసి బాధితులకు అండగా ఉండి వారి అభివృద్ధికి పాటుపడాలని, సంఘానికి చెడ్డ పేరు రాకుండా ప్రతి ఒక్కరూ వారి బాధ్యతలను గుర్తెరిగి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా సంఘంలో చేరిన సభ్యులు వ్యవస్థాపక అధ్యక్షులు గుంటగాని పేతురుకి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే మన సంఘం మరింత అభివృద్ధి చెందేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుంటగాని పేతురు రాష్ట్ర యువత అధ్యక్షులు గుంటగాని రాంప్రసాద్ స్థానిక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి వేడుకలు



### ముఖ్య అతిథిగా కొండిశెట్టి వెంకటరమణయ్య

**పామూరు, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 11.**

పామూరు పట్టణంలోని స్థానిక బిజెపి కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ పామూరు మండల అధ్యక్షుడు ఉమ్మడిశెట్టి శ్రీను అధ్యక్షతన పండిట్ దీన్ దయాల్ఉపాధ్యాయ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా కనిగిరి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య పాల్గొని పండిట్ దీన్ దయాల్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ దీనదయాళ్ ఉపాధ్యాయ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడుగా మరియు భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్తగా పనిచేశారని, 1937లో మొదటి కొద్దిమంది స్వయంసేవకులలో ఒకరిగా చేరి ప్రాదేశిక సహ ప్రచారక్ స్థాయికి ఎదిగి 1952లో భారతీయ జన సంఘ్ లో చేరి ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు 1967లో జన సంఘ్ అధ్యక్ష పదవి చేపట్టేవరకు ఆ పదవిలో కొనసాగారు. అలాగే ఆర్.ఎస్.ఎస్ వారపత్రిక పాంచజన్య, లక్నో దినపత్రిక 'స్వదేశ్'లకు సంపాద కీయులుగా వ్యవహరించారు. వికేంద్రీకృత రాజకీయ వ్యవస్థ, స్వావలంబన కల ఆర్థిక వ్యవస్థలు గ్రామాభివృద్ధికి ప్రధాన ఆధారం అని భావించారు. భారతదేశం ఒక స్వతంత్ర, స్వాలంబన దేశంగా ఉండాలని భావించేవారు. వ్యక్తివాదం, ప్రజాస్వామ్యం, సామ్యవాదం, కమ్యూనిజం, పెట్టుబడిదారీ విధానం వంటి పాశ్చాత్య భావనలపై భారతదేశం ఆధారపడ కూడదని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానంతర పాశ్చ త్యీకరణ నుండి బయటపడటానికి భారతదేశానికి ఇది అత్యవసరం దీన్‌దయాల్‌అభిప్రాయపడ్డాని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు సింగరాజు శివకృష్ణ, పెరమణ విజయ కుమారాచారి, కొప్పరపు వెంకట సుబ్బారావు, జాజం చిన సుబ్బయ్య, కొత్తూరు వెంకట హరగోపాల్, దేవిశెట్టి పవన్ కుమార్, పాదే అరవింద్, పందిటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# టేబల్ టెన్నిస్ విజేతగా కొంకల్లు జనార్దన్



**గుడిబండ స్వర్ణ సాగరం ఫిబ్రవరి 11**

మడకశిర ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో డిప్లొమా కోర్సు చదువుతున్న కొంకల్లు గ్రామానికి చెందిన శివన్న మంజుళ దంపతుల కుమారుడు జనార్దన్ ఇటీవల నంద్యాల జిల్లాలోని మహానంది వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో టేబుల్ టెన్నిస్ క్రీడల్లో విజేతగా నిలిచి బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా జనార్దన్ తల్లిదండ్రులు మాట్లాడుతూ మా అబ్బాయి విజేతగా నిలవడానికి కారణమైన మడకశిర ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ సరోజినీ దేవి, ఫిజికల్ డైరెక్టర్ రమేష్, అశిస్, కమల్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కొంకల్లు గ్రామస్తులు జనార్దన్ ను అభినందించి మంచి క్రీడాకారిగా ఎదగాలని ఆకాంక్షించారు.

# మైనర్ ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం



### మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 11**

మైనర్ ఇరిగేషన్ శాఖ నుండి రైతులకు, ప్రజలకు ఎటువంటి సమస్యలు రాకుండా చూసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులకు మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు ఆదేశించారు. మడకశిర పట్టణం, ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం నందు ఇరిగేషన్ శాఖ అధికారులు ఎస్ ఈ ,ఈ ఈ ,డి ఈ ,ఎ ఈ , మరియు చెరువు సంఘం అధ్యక్షులతో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి ఎం.ఎస్.రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని మడకశిర నియోజకవర్గంలో అత్యధిక చెరువులు ఉన్నాయి. చెరువు కట్ట గండ్లు కూర్చుట, మరియు తూముల మరమ్మత్తు, శిథిలావస్థలో ఉన్న మరువను మరమ్మతు చేయుట పనుల గురించి సమీక్ష నిర్వహించడం జరిగింది. చెరువులో కంపచెట్లు తొలగించుట, శిథిలావస్థలో ఉన్న చెక్ డాముల మరమ్మత్తు అవసరమైన చోట నూతనంగా చెక్ డ్యాములు నిర్మించుట గురించి చర్చించడం జరిగింది. రైతులకు, సామాన్యులకు అవసరమైన నిత్యావసరాలకు నీరు, తాగునీరు, వ్యవసాయానికి సాగునీరు అందించే పలు అంశాలపై సమీక్షలో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, తిప్పేస్వామి చర్చించారు. రానున్న వేసవి దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రైతులకు సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు, నీటి సంఘం అధ్యక్షులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఈనెల 22 నుంచి ఉదయకళేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**కోవూరు,స్వర్ణ సాగరం ఫిబ్రవరి 11**



ఈనెల 22 నుంచి రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రమైన గండవరంలో వెలసి ఉన్న గంగాపార్వతీ సమేత ఉదయకళే శ్వరస్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని పౌరసరఫరాలశాఖ రాష్ట్ర డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డితెలిపారు. కొడవలూరు మండలంలోని గండవరం శివాలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని జరిగే భారీ బ్రహ్మోత్సవాలు సజావుగా జరిగేందుకు అన్నీ శాఖల అధికారులతో సమన్వయకమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో నూతనంగా 25న రైతులకు రాష్ట్ర స్థాయిలో ఎద్దులబలప్రదర్శన, 26 నమహానంది సేవ, 27న కల్యాణం, 28న రథోత్సవం, తెప్పోత్సవం, సినీగాయకులతో పాటకచ్చేరి జరుగుతుందన్నారు. ఈ నాలుగు రోజులు భక్తులు భారీగా హాజరవుతారని వీరికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్నీ శాఖల అధికారులు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీటీ సారంగపాణి, ఎస్పై చిన్నపరెడ్డి కోటిరెడ్డి, ఉత్సవకమిటీ చైర్మన్ ఆలం మాలకొండయ్య, సర్పంచి రాజకుమారి, సురేష్, ఈవో శాంతయ్య, వైద్యులు, అన్నీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ భూతరాయ స్వామి 26వ వార్షికోత్సవ వేడుకలు



**అమరాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 11**

మండల పరిధిలోని వలస గ్రామం నందు శ్రీ భూతరాయస్వామి 26వ వార్షికోత్సవ వేడుకలు మరియు శ్రీకరియమ్మ దేవి,గౌరచంద్రమారమ్మదేవి పూజా కార్యక్రమాలను భక్తాదులు మరియు వలస గ్రామస్తుల సహకారంతో వైభవంగా నిర్వహించారు. పూజారి సన్నబాలప్ప ఆధ్వర్యంలోమూగదాళ బెట్టనుండికరియమ్మ దేవి మరియు సికె పుర గ్రామం నుండి గౌరచంద్ర మారమ్మ దేవతలను వలస గ్రామానికి ఊరేగింపు తీసుకొని వచ్చి దేవతమూర్తుల జలదిపూజ ఉత్సవాలు, హారతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విశేష పూజలు నిర్వహించారు.

# ఆలదపల్లి ఎస్సీ కాలనీ లో త్రాగునీటి ఎద్దడి

**అమరాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 11**



మండల పరిధిలో అలదపల్లి గ్రామం నందు ఎస్సీ కాలోని యందు తీవ్ర త్రాగునీటి గత వారం రోజులుగా నెలకొన్నట్లు ఎస్సీ కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అనేకసార్లు సంబంధిత గ్రామ కార్యదర్శికి మరియు సచివాలయ సిబ్బందికి కూడా విన్నవించినా కూడా పట్టించుకోవడంలేదని కాలోనివాసులు పేర్కొన్నారు. దేవత ఉత్సవాలు సందర్భంగా ప్రతి ఇంట్లో త్రాగునీటి ఎద్దడి కారణంగా ప్రత్యేక ట్యాంకర్లను సొంత డబ్బులతో ఏర్పాటు చేసుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఎస్సీ కాలనీలో డ్రైనేజ్ మరి రోడ్లపై చెత్తాచెదారం ఉన్నా కూడా పారిశుధ్య పనులు చేపట్టడం లేదని వారు పేర్కొన్నారు. సమయంత అధికారులు ప్రత్యేకత దృష్టి సారించి త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని డ్రైనేజ్ క్లీనింగ్ చేపట్టాలని కాలనీ వాసులు తెలిపారు.

# ఎమ్మెల్యే ను కలిసి ధన్యవాదాలు తెలియజేసిన మడకశిర నూతన విద్యుత్ శాఖ ఏ డి



**మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 11**

మడకశిర నూతన విద్యుత్ శాఖ ఏ డిగా రఘు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామిని మడకశిర పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం నందు మంగళవారం సాయంత్రం ఏ డి రఘు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి ధన్యవాదములు తెలిపారు . ఈ సందర్భంగా ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గంలో రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని, ముఖ్యంగా రైతులకు కరెంటు సరఫరాలో వివక్ష చూడరాదని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి పాల్గొన్నారు.


# సదరం ధ్రువీకరణ పత్రాలు పునః పరిశీలన తప్పనిసరి



### కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 11:**

పుట్టుకతోనే అందులుగా ఉన్న వారికి సదరం ధ్రువీకరణ పత్రాలు పునః పరిశీలన పరీక్షలు తప్పనిసరని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో దివ్యాంగుల వికలత్వ పెన్షన్ పొందుతున్న వారికి సదరం పున పరిశీలనలో భాగంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పాల్గొని దివ్యాంగుల సమస్యలను ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు. తద్వారా దివ్యాంగులకు కే ఎస్ ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగత్వం కలిగిన ప్రతి ఒక్కరికి సదరం ధ్రువీకరణ పత్రాలు అవసరమన్నారు. సదరం ధ్రువీకరణ పత్రాలు పునః పరిశీలన చేయించుకోకపోతే పింఛన్లను తొలగిస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు. వివిధ కేటగిరీల కింద పెన్షన్ పొందుతున్న దివ్యాంగులు అష్ట కష్టాలు పడుతున్నారు. వెరిఫికేషన్ సక్రమంగా నిర్వర్తించాలని డాక్టర్స్ కు అయన చూచించ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ సుబ్బయ్య డాక్టర్ తిరుపతి రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బొట్టు శ్రీనివాసులు చంటి వైద్య అధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.'




# సంక్రాంతికి వస్తున్నాం హీరోయిన్ కొత్త సిరీస్


ఈ మధ్య సీక్వెల్స్ అనేవి సర్వసాధారణమైపోయాయి. సినిమాలు, వెబ్ సిరీస్‌లు హిట్టయ్యాయంటే చాలు దానికి కొనసాగింపుగా రెండో భాగం, మూడో భాగం తీస్తూనే ఉన్నారు. తాజాగా తమిళ క్రైమ్ థ్రిల్లర్ 'సుడల్: ది వోర్టెక్స్' వెబ్ సిరీస్‌కు సీక్వెల్ రిలీజ్ డేట్ ప్రకటించారు. ఐశ్వర్య రాజేశ్ కదీర్ ప్రధాన పాత్రలో నటించిన ఈ థ్రిల్లర్ సిరీస్ ఫిబ్రవరి 28 నుంచి అమెజాన్ ప్రైమ్‌లోకి రానుంది. ఈ విషయాన్ని ప్రైమ్ వీడియో అధికారికంగా వెల్లడించింది. ఇది చూసిన అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. తమిళంలో వచ్చిన బెస్ట్ సిరీస్‌లో సుడల్ ఒకటి అని.. ఇన్నాళ్లకు రెండో పార్ట్ రిలీజ్ చేస్తుండటం సంతోషంగా ఉందని కామెంట్లు చేస్తున్నారు. సుడల్ మొదటి భాగం 2022లో అమెజాన్ ప్రైమ్‌లో రిలీజైంది. పార్తీబన్, కదీర్, ఐశ్వర్య రాజేశ్, శ్రేయారెడ్డి ముఖ్యపాత్రలు పోషించారు. పుష్కర్-గాయత్రి జంట కథ అందించగా బ్రహ్మ అనుచరణ్ దర్శకత్వం వహించారు. రెండో భాగానికి కూడా వీళ్లే పని చేస్తున్నారు.

**సుడల్ కథేంటి?**

తమిళనాడులోని సాంబలూరు అనే చిన్న గ్రామంలో ప్రజలు సిమెంట్ ఫ్యాక్టరీపై ఆధారపడి జీవనం సాగిస్తారు. ఆ ఫ్యాక్టరీ ప్రారంభించిన సమయంలో ఓ అమ్మాయి కనిపించకుండా పోతుంది. దాదాపు పాతికేళ్ల తర్వాత ఫ్యాక్టరీ తగలబడుతుంది. అప్పుడు ఫ్యాక్టరీ యూనియన్ లీడర్ షణ్ముఖం (పార్తిబన్) కూతురు నీల కనిపించకుండా పోతుంది. మరి ఆ అమ్మాయిలు ఏమయ్యారు? నీల సోదరి నందిని (ఐశ్వర్య రాజేశ్) సొంతూరిని వదిలేసి కోయంబత్తూరులో ఎందుకుంటోంది? ఈ మిస్సింగ్‌ల వెనక నీల హస్తం ఉందా? అనే ఆసక్తికర అంశాలతో సిరీస్ ఉత్కంఠగా సాగుతుంది. ఈ సిరీస్ మొత్తం ఎనిమిది ఎపిసోడ్‌లతో ఉంటుంది

# స్టార్ హీరోకు నాకు మధ్య గ్యాప్ వచ్చింది

## కారణం ఏంటో చెప్పిన శ్రీనివాస్ రెడ్డి



కామెడీతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించే నటుల్లో శ్రీనివాస్ రెడ్డి ఒకరు. కమెడియన్ గా ఎన్నో పాత్రల్లో మెప్పించారు ఈ టాలెంటడ్ నటుడు. తన కామెడీ టైమింగ్ తో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు శ్రీనివాస్ రెడ్డి. కమెడియన్ గానే కాదు హీరోగానూ సినిమాలు చేసి మెప్పించారు. ఎన్నో సినిమాల్లో వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న శ్రీనివాస్ రెడ్డి ఓ స్టార్ హీరో సినిమాలో మాత్రం ఎక్కువగా కనిపించడం లేదు. దాంతో ఆ స్టార్ హీరోకు శ్రీనివాస్ రెడ్డి మధ్య ఏదో అయ్యిందని గుసగుసలు వినిపించాయి. అయితే ఆ స్టార్ హీరో ఎవరు.? ఆయనకు శ్రీనివాస్ రెడ్డికి మధ్య ఏం జరిగిందో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. శ్రీనివాస్ రెడ్డి మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ తో ఎంతో క్లోజ్ గా ఉండేవారు. కానీ ఆతర్వాత ఈ ఇద్దరి మధ్య గ్యాప్ వచ్చింది. దాని గురించి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. నిజమే ఎన్టీఆర్ కు నాకు చిన్న గ్యాప్ వచ్చింది. మొదట్లో చాలా క్లోజ్ గా ఉండేవాళ్ళం. దాని తర్వాత ఆయనకు పెళ్లి అవ్వటం, నాకు పెళ్లి అవ్వటం, నేను వేరే సినిమాల్లో ఉండి ఇంపార్టెన్స్ లేకపోవడంతో నేను ఈ సినిమాలో చేయకూడదులే అనుకోవడం కావచ్చు. ఏదైనా చిన్న గ్యాప్ వచ్చిన మాట వాస్తవం. దానికి చుట్టుపక్క క్యారెక్టర్లు హెల్ప్ అవుతాయి. ఏదైనా మన గురించి ఒకటి చెవిలో పెడితే ఎన్టీఆర్ కూడా ఆలోచిస్తారు. కానీ ఫోర్స్ ఎక్కువ ఉంటే సరేలే అంటారు. ఆయనకు అది లేకపోయినా ఆ చుట్టుపక్కన ఉన్నోళ్ళు నన్ను కట్ చేసి ఉండొచ్చు. మంచి రిలేషన్ ఉండేది తారక్ తో నాకు. అప్పట్లో నేను ఆయన ఎలక్షన్ లో ప్రచారానికి వెళ్ళినప్పుడు. వాళ్ళు చేసిన ప్లాన్ అద్భుతం. ఇన్ని ఇంత ప్రచారం ఇంత గ్యాప్ లో ఆయనకి ఎంటర్ టైన్మెంట్ ఫ్రెండ్స్. ఫస్ట్ సెక్టార్ లో రాజీవ్ ఎంటర్ అవుతాడు. దాని తర్వాత సమీర్ ఎంటర్ అవుతాడు. దాని తర్వాత రాఘవ్ ఎంటర్ అవుతాడు. రఘు ఎంటర్ అవుతాడు. అందరూ ఫ్రెండ్స్ అందరూ బాగా క్లోజ్. నేను ఖమ్మం ఎంటర్ అయినప్పుడు నేను వస్తాలే అన్నాను చెప్పి ఖమ్మం ఎంటర్ అయిన దగ్గరనుంచి ఎన్టీఆర్ తో నేను ఉన్నాను. ఖమ్మంలో అద్భుతమైన సెలబ్రేషన్ జరిగింది. భారీ ఎత్తున జనం వచ్చారు. మొత్తం ఆ ప్రచారంలో ఖమ్మం టాప్. అది అయిపోయిన తర్వాత అందరం కార్లలో బయలుదేరాం. తారక్ కారులో ఎక్కాలి నేను. ఎక్కు అన్నాడు. నేను ఒక బ్యాగు తెచ్చుకున్నాను. ఆ బ్యాగు వెనక కారులో ఉంది తెచ్చుకుంటా అని అది తెచ్చుకునే లోపు ఇంకొకళ్ళు ఎవరో ఎక్కారు. ఆ బండి బయలుదేరిపోయింది. ముందు వెళ్ళిపోయింది అది. సర్లే అని నేను వెనక కారోలో ఎక్కా.. కొంచెం దూరం వెళ్ళిన తర్వాత ఓ బండి కింద పడి ఉంది. దిగి వెళ్తూ ఉంటే ఒక పిచ్చి అతను ఉన్నాడు. బాగా డస్టీగా.. ఒక పిచ్చి అతను. ఆయనతో ఎవరో మాట్లాడుతున్నారు. మేము అటు వెళ్లి ఆ బండి లాగి చూస్తే దాంట్లో తారక్ లేడు. ఎక్కడున్నాడబ్బా అని చూస్తే.. ఆ బాగా డస్టీగా పైనుంచి కింద దాకా అసలు గుర్తుపట్టే విధంగా తారక్ ఉన్నాడు. చూస్తే అదేంటన్నా ఎలా ఉన్నావంటే.. తలనుంచి బ్లడ్ వస్తుంది. నేను నా బ్యాగ్ లో ఉన్నటువంటి వాటిని తలకు చుట్టేసాను.ఆతర్వాత కిమ్స్ కి తీసుకొచ్చేశారు. ఆ ప్రాసెస్ లో ఒక అతను సడన్ గా కావాలని అన్నాడో లేకపోతే సెటైర్ గానో ఒక మాట అన్నాడు. నువ్వు అడుగుపెట్టావు యాక్సిడెంట్ అయింది అన్నాడు. నాకు కిందనుంచి మొత్తం షేక్ వచ్చింది బాడీ ఒకేసారి. ఏంది ఇంత మాట అనేశాడు అని నేను తిరిగి రీటర్న్ ఇచ్చాను.



# 'స్వాగ్' చూపించాడు.. 'సింగిల్' అవతారమెత్తాడు

విలక్షణ చిత్రాలతో యువ ప్రేక్షకుల్లో తనకంటూ ఒక ఫాలోయింగ్ సంపాదించుకున్న నటుడు.. శ్రీ విష్ణు. ముందు క్యారెక్టర్ రోల్స్ చేసినా.. తర్వాత హీరో పాత్రలకు మారి, హిట్లు కొట్టడంతో తన స్థాయి పెరిగింది. శ్రీ విష్ణు సినిమా అంటే ఏదో ఒక వైవిధ్యం ఉంటుందనే భరోసా ప్రేక్షకుల్లో ఉంది. గత ఏడాది అతను 'స్వాగ్' మూవీతో ప్రేక్షకులను పలకరించాడు. విడుదలకు ముందు ఈ సినిమా మంచి హైపే తెచ్చుకుంది. కానీ ఆ అంచనాలకు తగ్గట్లు సినిమా లేదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఐతే బాక్సాఫీస్ దగ్గర ఓ మోస్తరు ఫలితాన్ని అందుకున్న ఆ చిత్రం.. ఓటీటీలో మాత్రం మంచి ఆదరణ దక్కించుకుంది. కొన్ని రోజుల పాటు ఆ సినిమా సోషల్ మీడియాలో ట్రెండ్ అయింది. థియేటర్లలో సరిగా ఆడకపోయినా.. ఈ స్పందన శ్రీ విష్ణుకు ఆనందాన్ని ఇచ్చే ఉంటుంది. ఈ ఉత్సాహంలో అతను తన కొత్త సినిమాల పనిలో పడిపోయాడు. తన నెక్స్ట్ రిలీజ్‌కు సంబంధించి ఈ రోజు అప్‌డేట్ కూడా వచ్చింది.శ్రీ విష్ణు నటిస్తున్న కొత్త చిత్రం పేరు ఈ రోజు ప్రకటించారు. 'సింగిల్' అనే ట్రెండ్ టైటిల్ పెట్టారీ చిత్రానికి. సోషల్ మీడియా కాలంలో పెళ్లి కాని వారిని సింగిల్ అని సంబోధిస్తూ కామెంట్లు చేయడం కామన్. ఈ మాట బాగా పాపులర్ అయింది. కాబట్టి ఇది యూత్‌కు బాగా కనెక్ట్ అయ్యే టైటిల్ అనే చెప్పాలి. ఈ సినిమా ఫస్ట్ లుక్ కూడా ఇంట్రెస్టింగ్‌గా కనిపిస్తోంది. శ్రీ విష్ణు నుంచి యూత్ ఆశించే అల్లరి ఈ సినిమాలో ఉంటుందనే అనిపిస్తోంది. ఈ చిత్రాన్ని గీతా ఆర్ట్స్ లాంటి పెద్ద నిర్మాణ సంస్థ ప్రొడ్యూస్ చేస్తుండడం విశేషం.



# బ్యాడ్ లక్ అంటే ఈ అమ్మడిదే!

## యంగ్ హీరో సినిమా కోసం 1000కోట్ల సినిమాను మిస్ చేసుకుంది

సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్స్ అవకాశాల కోసం ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ.. దూసుకుపోతున్నారు. కొంతమంది స్టార్ హీరోల సినిమాల కోసం ఈగర్ గా ఎదురుచూస్తున్నారు.అలాగే మరికొంతమంది. డేట్స్ అడ్జెస్ట్ అవ్వక ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలను మిస్ చేసుకుంటారు. తాజాగా ఓ హీరోయిన్ యంగ్ హీరో సినిమా కోసం ఏకంగా రూ. 1000 కోట్ల భారీ సినిమా ఆఫర్ మిస్ చేసుకుంది. ఇంతకూ ఆ హీరోయిన్ ఎవరో తెలుసా.? అవకాశం తలుపు తట్టడమే గొప్ప విషయం. కానీ ఈ అమ్మడి భారీ బ్లాక్ బస్టర్ సినిమాను మిస్ చేసుకోవడంతో అభిమానులు తెగ ఫీల్ అవుతున్నారు. ఇంతకూ ఆ అమ్మడు ఎవరు.? ఆమె మిస్ చేసుకున్న భారీ బడ్జెట్ మూవీ ఏది.? ఒక్కసారి చూద్దాం.! యంగ్ హీరో సినిమా కోసం భారీ బ్లాక్ బస్టర్ మూవీ మిస్ చేసుకున్న హీరోయిన్ ఎవరో కాదు. లైగర్ బ్యూటీ అనన్య పాండే. బాలీవుడ్ లో ఈ భామ క్రేజీ హీరోయిన్ గా పేరుతెచ్చుకుంది. తన అందాలతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది ఈ వయ్యారి. ఇక తెలుగులో అనన్య విజయ్ దేవరకొండ హీరోగా నటించిన లైగర్ సినిమాతో పరిచయం అయ్యింది. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. దాంతో తిరిగి బాలీవుడ్ కు చెక్కేసింది. ఇటీవలే ఆమె తండ్రి లైగర్ సినిమాను అనన్య అయిష్టంగానే ఒప్పుకుందని షాకింగ్ కామెంట్స్ చేశారు. అనన్య నటించిన సినిమాలు ప్రేక్షకులను మెప్పించలేకపోతున్నాయి. ఆమె చేసిన సినిమాలన్ని వరుసగా ఫ్లాప్ అవుతున్నాయి. దాంతో ఓ భారీ సక్సెస్ కోసం ఎదురుచూస్తుంది. ఈ నేపథ్యంలో ఆయనకు డైరెక్టర్ ఇంతియాజ్ అలీ తెరకెక్కిస్తున్న సినిమాలో ఆఫర్ వచ్చిందట. బాలీవుడ్ లో ఇంతియాజ్ అలీ ప్రేమకథలు తెరకెక్కించడంలో దిట్ట. ఆయనతో సినిమా చేయడానికి స్టార్ నటీనటులు ఎదురుచూస్తారు. ఇంతియాజ్ అలీ ఓ భారీ బడ్జెట్ సినిమాను ప్లాన్ చేస్తున్నాడు. ఆ సినిమాలో హీరోయిన్ గా అనన్యను అనుకున్నారట. అయితే కార్తీక్ ఆర్యన్ సినిమా షూటింగ్ లో ఉండటంతో డేట్స్ అడ్జెస్ట్ కాక ఇంతియాజ్ అలీ సినిమాను రిజెక్ట్ చేసిందట. ఇప్పుడు ఇదే వార్త బాలీవుడ్ లో జోరుగా షికారు చేస్తుంది.